


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 21 | వెల : 4 | శుక్రవారం 03 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# క్రీడా అవార్డులు ప్రకటించిన కేంద్రం

## నలుగురికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలు

**డి.గుకేశ్, హర్మన్‌ప్రీత్ సింగ్, ప్రవీణ్ కుమార్, మను బాకర్‌ల ఎంపిక**

**అర్జున అవార్డుకు 32మంది, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురి ఎంపిక**

**అర్జున అవార్డుల్లో తెలుగమ్మాయిలు దీప్తి, యర్రాజీలకు చోటు**









**న్యూఢిల్లీ,జనవరి2:** క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది. చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ బాకర్‌ను వరించాయి.

### తెలంగాణలో క్రీడాకారులకు ప్రోత్సాహం

## దీప్తి జివాంజికి సిఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్,జనవరి2:** తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్-2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అ÷-లథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలిపారు.

### రైతు భరోసాపై కొత్తగా దరఖాస్తులు

## 14 నుంచి అమలు




**హైదరాబాద్, జనవరి 2 :** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ గురువారం చర్చించింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి హాజరై, రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసా అమలుపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. పంట సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టొద్దని కమిటీ సమాచారం.

# 14నుంచే రైతుభరోసా పంపిణీ

# రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన

**అసలుసిసలు సాగుదారులకే సాయం**

**కేబినేట్ సబ్ కమిటీలో మరోమారు చర్చ**

**హైదరాబాద్,జనవరి2:** రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా,



మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ప్రధానంగా చర్చ జరిగింది.

# రైతు భరోసాపై షరతులా..?

## సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



**హైదరాబాద్, జనవరి 2 :** రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు.

## నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ



**హైదరాబాద్, జనవరి 2 :** కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.

## వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం

**పోటాపోటీగా ఆప్, బిజెపిల పోస్టర్ల యుద్ధం**



**న్యూఢిల్లీ,జనవరి2:** అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకు నేందుకు ఆమ్‌ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజీవ్రాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజీవ్రాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజీవ్రాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్

# ప్రారంభోత్సవం తేదీ ఖరారు

**హైదరాబాద్, జనవరి 2 :** చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం



రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం నిరాశపరిచింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మద్యం అమ్మకాల్లో పోటీపడ్డ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్




తెలంగాణలో డిసెంబర్ 31వ రోజు రూ.403 కోట్ల మద్యం అమ్మకాలుఏపీలో డిసెంబర్ 30వ తేదీన రూ.219 కోట్లు.. డిసెంబర్ 31వ తేదీన రూ.113 కోట్లు మద్యం అమ్మకాలుడిసెంబర్ 28 నుండి ఈరోజు ఉదయం వరకే దాదాపు రూ.1800 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు అంచనా పారిశుద్ధ్య వాహనాల కోసం పార్కింగ్ స్థలాన్ని గుర్తించండి: నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

# కార్పొరేషన్ ఆవరణ లో మేయర్ ఆకస్మిక తనిఖీలు...





**బల్దియా 02 జనవరి 2025 :** పారిశుద్ధ్య వాహనాలను నిలపడానికి పార్కింగ్ స్థలాన్ని గుర్తించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులకు సూచించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో వివిధ విభాగాల వింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ స్టేడియం సమీపం లో నిర్మించ తలపెట్టిన స్విమ్మింగ్ పూల్ పనులను 3 నెలల్లో పూర్తి చేసేలా చూడాలని, పారిశుద్ధ్య వాహనాలను నిలపడానికి పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని ఇందుకోసం బల్దియా ఆవరణ లో లాండ్రోమాట్ తో పాటు ప్రధాన కార్యాలయానికి సమీపంలోని అనువైన ప్రదేశాలను గుర్తించాలని, వాహనాలను మంచి స్థితిలో శుభ్రం గా ఉంచడానికి ట్రాన్స్ఫర్ స్టేషన్లు, పార్కింగ్ ప్రాంతాలకు సమీపంలో గుర్తించబడిన పారిశుధ్య వాహనాలను శుభ్రపరిచే స్థలాన్ని ఎంపిక చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.కార్పొరేషన్ ఆవరణ లో గల బహిరంగ ప్రదేశాల్లో పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలని హెచ్ ఓ ను ఆదేశించారు.పాత తుప్పు పట్టిన దెబ్బతిన్న వాహనాలను స్క్రాప్ కింద అమ్మకానికి టెండర్ లు పిలవాలని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.

**బల్దియా కార్యాలయ ఆవరణ లో మేయర్ ఆకస్మిక తనిఖీలు...** అంతకుముందు బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణ లో మేయర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఇండోర్ స్టేడియం సమీపం లో నూతనం నిర్మించనున్న స్విమ్మింగ్ పూల్ ప్రాంతాన్ని, ప్లానిటోరియం ఏరియా తో పాటు తాత్కాలిక మరుగుదొడ్లు గా ఏర్పాటు చేయనున్న టాయిలెట్ బస్ లను పరిశీలించి వాటి స్థితిగతులను సి ఎం హెచ్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. కాకతీయ మ్యూజికల్ గార్డెన్ కు ఎదురుగా ఉన్న బల్దియా స్థలం లో పచ్చదనాన్ని ఏర్పాటు చేయాలని హెచ్ ఓ ను ఆదేశించారు. ఇదే ప్రాంతం లో వినాయక విగ్రహాలను తయారు చేయడానికి నిర్మించిన షెడ్డు ను మేయర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు రమేష్ లక్ష్మ రెడ్డి డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ నూతన ఏ.ఎస్పీ



**జనగామ** డివిజన్ నూతంగా ఏ.ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పండరి చేతన్ నితిన్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాలను అందజేశారు. మహారాష్ట్ర కు చెందిన పండరి చేతన్ నితిన్ కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి 2022 సంవత్సరంలో ఐపిఎస్ కు ఎంపికై, గత ఏడాది శిక్షణ పూర్తి చేసుకొని ప్రస్తుతం గ్రేహౌండ్స్ లో విధులు నిర్వహిస్తు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జనగామ ఏ. ఎస్పీ గా పండరి చేతన్ నితిన్ నిన్నటి రోజున బాధ్యతలు చేపట్టారు.

# ఆరోగ్యదర్శి"ని వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

ఆరోగ్యదర్శిని 10వ వార్షికోత్సవ సంచికను, నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ , వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి బుధవారం



ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్యదర్శిని పక్షపత్రిక పదేళ్లుగా నిర్విరామంగా వెలువరించడం అభినందనీయమన్నారు. అలాగే ఉచిత హోమియో క్యాంపుల నిర్వహిస్తూ ప్రజలకు హోమియోపతి పై అవగాహన కల్పించడంలో విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ ఒకవైపు వైద్యం చేస్తూనే మరోవైపు ఆరోగ్య దర్శిని పక్షపత్రికను 10 సంవత్సరాలుగా కొనసాగించడం హర్షనీయమన్నారు. సమాజానికి విలువైన ఆరోగ్య సూచనలు ఇచ్చే ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎంతగానో ప్రజలకు ఉపయోగపడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఇటువంటి ఆరోగ్య సమాచార పత్రిక 10 సంవత్సరాలుగా డాక్టర్ శ్రీధర్ సంపాదకత్వంలో మన వరంగల్ నుంచి వెలువడుతుండడం అభినందనీయం అన్నారు. నూతన సంవత్సరము అందరూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఆనందంగా జీవించాలని తెలిపారు.అనంతరం ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచమంతా ఆరోగ్యం గురించి పరితపిస్తూ అనారోగ్యం గురించి కలత చెందుతున్నారు. నేడు వస్తున్న వ్యాధులకు రూ.వేల నుండి లక్షల రూపాయలు ఖర్చు అయినా కూడా కొన్ని సమస్యలు నయం కావడం లేదన్నారు . ఇప్పుడు ఇప్పుడే ప్రజలు ప్రత్యామ్నాయ మార్గం గురించి అన్వేషిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత సరళ వైద్య విధానాలకు రోజురోజుకీ ఆదరణ పెరుగుతుందని అన్నారు. ప్రజా శ్రేయస్సును కాంక్షిస్తూ ఆరోగ్యం పై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ యొక్క ఆరోగ్య దర్శిని పక్షపత్రికను నడపడం జరుగుతుందన్నారు. ఈ ప్రయాణంలో సహకరిస్తున్నటువంటి పాఠకులకు, మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరిక విజయకుమార్, వేణురావు,తమ్మిఎల్లి రాజు,పూజారి విజయ్, దేవేందర్ రెడ్డి , మహేందర్ రెడ్డి, పి.విజయ్, బుర్ర సుధాకర్,రాజు ప్రసాద్, సంపత్,కే.సుదాకర్,రాజు, వెంకట్, రాజేందర్, సతీష్, సంతోష్, కోమకుల మధు, కోట్ కూరపాటి రమేష్, పెరుమాండ్ల వెంకట్, రాజు యాదవ్, కృష్ణ, పీసురాజిరెడ్డి, మోహన్ రావు, భిక్షపతి, శశి, చంటి, తదితరులు పాల్గొన్నారు.ం

# ఆపరేషన్ స్మైల్ ను విజయవంతం చేద్దాం

– కమీషనరేట్ పరిధి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీ సమీక్షా సమావేశం.
– రామగుండం సీ పీ ఎం శ్రీనివాస్





**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత, జనవరి - 02( న్యూస్ 9)**ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ జనవరి ఒకటో తారీకు నుండి 31 వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ - ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షత గా గురువారం వివిధ ప్రభుత్వ శాఖలతో నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఆపరేషన్ స్మైల్ -%×% లో పాలుపంచుకొంటున్న ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని అన్నారు. కానీ క్షణికావేశంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి ,తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలని అన్నారు. భిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టీ లు, వివిధ రకాల పరిశ్రమలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాల కు పంపే విధంగా చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు.ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ఎ.సి.పి. మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్- రమేష్ బాబు, ఎస్.ఐ- రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య, సి.డబ్ల్యు.సి చైర్మన్-శ్రీధర్, డీ.ఎం %e% హెచ్.ఓ- డాక్టర్.అన్నప్రసన్న కుమారి, లేబర్ ఆఫీసర్- హేమలత, సత్యనారాయణ, డి.సి.పి.ఓ- కమలాకర్, ఆనంద్, పి.ఓ- జితేందర్, డి.ఇ.ఓ సెక్టర్ ఆఫీసర్ - సత్యనారాయణమూర్తి, అజీముద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనర్ ఆఫీసర్- రజిత, చైల్డ్ లైన్- ఉమాదేవి, రమాదేవి, ప్రవీణ్ కుమార్, సి.డబ్ల్యు.సి మెంబర్- శ్యామ్ సుందర్, సుమలత, సబ్ డివిజనల్ ఇన్చార్జ్, టీం సభ్యులు పాల్గొన్నారు.

## మంథని పట్టణంలో పర్యటించి పురపాలక కార్యాలయానికి స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...

**సంక్రాంతి లోపు జాతీయ రహదారి కటింగ్ పనులు పూర్తి కావాలి**





**మంథని / పెద్దపల్లి, రవీందర్ నేత జనవరి-02 ( న్యూస్ 9):** మంథని మున్సిపల్ భవన నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం మంథని పట్టణంలో పర్యటించి పురపాలక కార్యాలయానికి స్థలాలను పరిశీలించారు. అనంతరం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి ట్రెంచ్ కటింగ్ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... మంథని పట్టణం లోని ఓల్డ్ ఎస్సీ హాస్టల్ నందు అందుబాటులో ఉన్న 26 గుంటల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి పురపాలక భవన నిర్మాణానికి అనువైన చోటు ఎంపిక చేయాలని, త్వరలోనే ఐటి పరిశ్రమల శాఖ మంత్రి చే పురపాలక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణం పనులపై కలెక్టర్ సమీక్షిస్తూ సంక్రాంతి లోపు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేయాలని, ట్రెంచ్ కటింగ్ లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తూ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని, సంక్రాంతి లోపు సంబంధిత భూములను నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ ఎను మనోహర్, ఏ.డి.సర్వే ల్యాండ్ శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పై సచివాలయంలో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం



**మంథని / హైదరాబాద్, జనవరి -02 (న్యూస్ 9):** రైతు భరోసా పై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన గురువారం సచివాలయంలో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమిటి రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంథని గ్రంథాలయాన్ని సందర్శించిన అంతటి అన్నయ్య గౌడ్



**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్, జనవరి -02 (న్యూస్ 9):** పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ గురువారం మంథని గ్రంథాలయం శాఖను సందర్శించి రీడర్స్, సిబ్బందితో గ్రంథాలయంలోని సౌకర్యాలు, పుస్తకాల గురించి తెలుసుకొని రాబోవు కాలంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఈ గ్రంథాలయంలో నీటిబోరు రీడర్స్ కు టాయిలెట్స్ లైబ్రరీని డిజిటలైజేషన్ చేయడానికి కృషి చేస్తానని చెప్పడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ని గ్రంథాలయ సిబ్బంది ఘనంగా సత్కరించడం జరిగినది. అనంతరం తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ గీత ప్రచార సమితి కార్యదర్శి రాజమౌళి గౌడ్ చైర్మన్ కు భగవద్గీతను అందించి శాలువతో సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో వందువట్ల రమణ కుమార్ రెడ్డి అడ్వకేట్, మంథని గ్రంథాలయ లైబ్రరీ మురళి, పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ అధికారులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని
టీపీసీసీ ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాయపురం సాంబయ్య



**వర్ధన్నపేట, జనవరి 2 (న్యూస్ 9)** గురువారం రోజున ఖమ్మం రోడ్ వద్దగల ఆయన కార్యాలయంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక వ్యవస్థను ఒక గాడిలో పెట్టిన గొప్పవ్యక్తి, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అన్నారు. ఆయన లేనిలోటును ఎవరుతీర్చలేదన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇల్లందుల సమ్మయ్య, ఎలీషా, సుమతి,రబ్బాని, పి. సురేందర్, పై. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిన్న మేరీనా బీచ్ లో గల్లంతు అయిన సాయి సంతోష్ రెడ్డి మృతదేహాన్ని గుర్తించి, అప్పగించండి

**తమిళనాడు ముఖ్యమంత్రికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లేఖ**

తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని మేరీనా బీచ్ లో గల్లంతు అయిన సాయి సంతోష్ రెడ్డి మృత దేహాన్ని గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించే చర్యలు వేగవంతం చేసే సహాయం చేయాలని కోరుతూ గురువారం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఉత్తరం ద్వారా.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బరువెక్కిన హృదయంతో, ప్రగాఢమైన వేదనతో, ఒక కుటుంబాన్ని ఊహకందని బాధను మిగిల్చిన సంఘటన గురించి మీకు వ్రాస్తున్నాను సార్, సాయి సంతోష్ రెడ్డి, %టి.జు% మొదటి సంవత్సరం చదువుతున్న 18 ఏళ్ల విద్యార్థి, సవిత యూనివర్సిటీలో చదువుకున్నారు. నూతన సంవత్సర 2025 జనవరి 1న స్నేహితులతో కలిసి సముద్ర లోకేషన్ను సందర్శిస్తుండగా మెరీనా బీచ్ లోని విషాదకరంగా మునిగిపోయారు. మృతదేహాన్ని గుర్తించేందుకు సిటీ పోలీసులు (డి6 అన్నా స్క్వేర్ పోలీస్ స్టేషన్) ఎడతెగని ప్రయత్నాలు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదు. పోలీసులు తమ సామర్థ్యాల మేరకు వెళ్లారు, నేవీ మరియు కోస్ట్ గార్డ్ కూడా పాల్గొన్నారు. అయినప్పటికీ, మృత దేహం కనుగొనలేదు వారి కుటుంబం శోకం భరించలేనిదిగా ఉంది.సాయి సంతోష్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లాలోని నందివర్గం గ్రామానికి చెందినవారు, ఇది నా నియోజకవర్గం. అతని తల్లిదండ్రులు నా నియోజకవర్గం సభ్యులు, నేను వారిని ఎంతో గౌరవిస్తాను. వారి ఊహాతీతమైన నష్టం, వారి కుమారుడి విషాద మరణం భరించలేదని. వారి కుటుంబాన్ని మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని తీవ్రంగా కదిలించింది.ఈ విషయంలో, మృతదేహాన్ని వెలికితీసేందుకు తక్షణమే ముమ్మరంగా చర్యలు తీసుకునేలా పోలీసులు, నేవీని ఆదేశించాలని మీ దయతో నేను హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. రెండు రోజులు కావస్తుంది ఇంకా మృతదేహాన్ని కనుగొనలేదు, వెంటనే మృతదేహాన్ని గుర్తించి తక్షణమే అతని తల్లిదండ్రులకు అప్పగించాలని మిమ్మల్ని కోరుతున్నాం అని ఆమె లేఖ ద్వారా కోరారు.సాయి సంతోష్ రెడ్డి తండ్రి %no%. వెంగళ రెడ్డి సంప్రదింపు వివరాలు ఏవైనా సహాయం లేదా సమన్వయం కోసం - వెంగళ రెడ్డి నందివర్గం గ్రామం , నంద్యాల డిస్ట్రిక్ట్ కాంటాక్ట్ నెం: 98490 96900 కు సహకరించగలరు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# యాసంగి పంటకు వెంటనే నీటిని విడుదల చేయాలి

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు...**



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత , జనవరి -02 (న్యూస్ 9):**గుండారం రిజర్వాయర్ నుండి యాసంగి పంటకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఎస్సారెస్పీ ఈ ఈ కార్యాలయం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంథని ప్రాంతం వ్యవసాయంపై ఆధారపడి ఉంటుందని, వ్యవసాయాన్ని నమ్ము రైతులు యాసంగి పంటను మొదలుపెట్టారని ఎస్సారెస్పీ నుండి నీటిని విడుదల చేయకుంటే రైతులు పంట నష్టపోయే అవకాశం ఉన్నందున గుండారం రిజర్వాయర్ నుండి వెంటనే నీటిని విడుదల చేయాలని వినతి పత్రం లో తెలియజేయడం జరిగింది. యాసంగి పంట సీజన్ ప్రారంభం అయిందని, సంబంధిత అధికారులు నీటి విడుదలపై దృష్టి సారించి మంథనిలో వ్యవసాయంపై ఆధారపడ్డ రైతులకు నీటిని అందించాలని ఇట్టి సమస్యపై రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆసంగి పంట చేతికి వచ్చే విధంగా మంథని ప్రాంత రైతులకు సాగు నీరు అందించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్సారెస్పీ ఏఈ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ మండల బాధ్యులు మంథని లింగయ్య, వ్య.కా.స జిల్లా ఉపాధ్యక్షుడు బావు రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సురేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీరు ఇప్పించండి సారు....

పాల్వంచ పట్టణ పరిధిలో ఉన్నా పాండురంగాపురం తండా గ్రామ పంచాయతీ గ్రామస్తులు గత రెండు నెలలుగా నీరు లేక ఇబ్బంది పడుతున్నారు . ఇదే విషయమై అధికారులకు ఎంత మొర పెట్టుకున్న ఏ ఒక్కరు సమస్య పరిష్కారం చేయలేదు, దీనితో విసుకు చెందిన ప్రజలు గ్రామ పరిధిలో ఉన్నా బోర్ దగ్గర ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు, అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఒకవైపు భగీరథ నీళ్ళు గత వారం రోజులు గా రావటం లేదు అనీ, అలాగే పంచాయతీ నీళ్ళు రాక రెండు నెలలు కావస్తున్న అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉన్నదని, విధి లైట్లు వెలగటం లేదని, అలాగే గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని ఎంపిడివో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వీరబాబు గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది... స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శి, యంపిఓ, యంపిడివో లు ఎవ్వరు స్పందించలేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో గార్ల శ్రీను, రాము ఇట్టబోయిన, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, చల్లా లింగయ్య తదితరులు పాల్గొన్నారు, సమస్య పరిష్కారం చూపకపోతే ఖాళీ బిందెలతో ఆఫీస్ ముందు నిరసన ధర్నా చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు



# కల్లుట్ల కార్తిక్ పుట్టినరోజు సందర్భంగా 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం





**న్యూస్ 9 కారంపూడి:-**శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద కల్లుట్ల కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన వారు కల్లుట్ల మునీంద్ర రావు ధర్మపత్ని యేగమ్మ కుమారుడు కల్లుట్ల రమేష్ బాబు ధర్మపత్ని లక్ష్మి పద్మావతి కుమారుడు కార్తీక్ కుమార్తె మనస్విని కుటుంబ సభ్యుల సహకారంతో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ నిర్వహించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, మాడిశెట్టి నరసింహారావు, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, గుండా ప్రసన్న, కొల్లిపొర వెంకటలక్ష్మి కుమారి, పల్లా పద్మ, భాను తేజ, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవ భోజనాల పంపిణీలో పాల్గొన్నారు.

# ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కృషి తో... నరసరావుపేట నియోజకవర్గానికి బాటలు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, బీసీ సెల్ స్పోక్స్ పర్సన్ గోరంట్ల నాగేశ్వరావు లు వెల్లడిలి

న్యూస్9 మాచర్ల :-ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కృషి తో... నరసరావుపేట నియోజకవర్గానికి బాటలు వె స్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, బీసీ సెల్ స్పోక్స్ పర్సన్ గోరంట్ల నాగేశ్వరావు లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడేపల్లి గ్రామంలో కేంద్ర విశ్వవిద్యాలయం మంజూరుకు, వరికపూడి శెల కు కేంద్రము నుంచి ప్రతిపాదనలు రావటాని చేసిన కృషి ఫలితమేనని అన్నారు. అదే విధంగా నకరికల్లు సమీపాన ఇండో ఇజ్రాయిల్ ఉద్యాన శాఖ ప్రాజెక్టు ఏర్పాటు కూడా ఎంపీ కృషి యే అని కొనియాడారు. పల్నాడు ప్రాంతంలో ని రైతులు పొలాలకు వెళ్లే రహదాలకు సైతం నిధులను కేటాయించి రైతులు పొలాల నుంచి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారని గుర్తు చేశారు.
ఎంపి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు: నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కు మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, బీసీ సెల్ స్పోక్స్ పర్సన్ గోరంట్ల నాగేశ్వరావు, కారంపూడి మండల నాయకులు చప్పిడి రాము, గమిడి పూర్ణ, యస్ పిర్ ర్ కృష్ణ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి విస్సన్నపేట మండల అధ్యక్షుడుగా గంగిశెట్టి మధు ఏకగ్రీవం



**విస్సన్నపేట న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**విస్సన్నపేట మండల అధ్యక్షులుగా భారతీయ జనతా పార్టీ నుండి గంగిశెట్టి మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ పరిశీలకులైన బోగవల్లి శ్రీధర్ , మాదాల రమేష్ గంగిశెట్టి మధు ను విస్సన్నపేట అధ్యక్షులుగా తీర్మానించి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. గండిశెట్టి మధు ను మండల అధ్యక్షులుగా మేడ కమలాకర్,పిల్లి యలమందరావు ప్రపోజ్ చేయగా మండల బూత్ కమిటీ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఆయనకు మద్దతు ఇవ్వడం జరిగింది.అనంతరం బిజెపి నాయకులు గంగిశెట్టి మధును దుశ్శాలువతో సత్కరించి అధ్యక్షులుగా ప్రకటించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోలే శాంతి, నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు, విస్సన్నపేట మాజీ మండల అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు,తోకల సుమ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల వెంకట శ్రీనివాసరావు,అబ్బినేని బాబు,ఎస్సీ మోర్చా నాయకులు పులపాక బాబు,లామ్ కొండలరావు, తోకలశంకర్,జిల్లా నాయకులు మేడా కమలాకర్,హైందవ శక్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు కొత్తూరు ప్రసన్న,ఓబీసీ జిల్లా కార్యదర్శి పిల్లి యలమందరావు,కందుకూరి మోహన్,వేగి రామారావు, గ్రంధి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట, జనవరి 2 (న్యూస్ 9)** ఐనవోలు మండల పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో మడికొండ మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు మామ రాజారపు మల్లయ్య అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఅనంతరం ఐనవోలు మండల



కేంద్రం లోని శతనాల పుష్పలత, బరిగేల రత్నము, కత్తుల నాగలక్ష్మి మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం పున్నెల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా గోపి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, ఎస్టి సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్, మాజీ ఎంపిటిసి మధు, మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు యాకర సాంబయ్య, మండలఅధికార ప్రతినిధి కొతూరి సునీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేల భాస్కర్, ఇల్లందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈతకోట గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ వీధిలో ఉన్న ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం వద్ద మోటూరి వారి రామాలయం అంటూ ఇంటి పేరుతో గొడవలకు దిగుతున్న మోటూరి వారు








రాజకీయ నాయకుల ఫొటోలతో శుభాకాంక్షలు తెలిపుతూ ఇంటి పేరుతో వైర్యం సృష్టిస్తున్న కొంతమంది మోటూరి వారు.
అందరు ఆరాధ్య దైవంగా అభిమానించే జననేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫొటో స్థానిక ప్రజాప్రతినిధుల రాజకీయ నాయకుల ఫొటోలను అడ్డుపెట్టుకుని మోటూరి వారు మోటూరి వారి రామాలయంమని ఇంటి పేరును ముద్రంచి రాజకీయం చేస్తున్నారు...
ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ కి హాల్ వద్ద
గ్రామంలో ఎక్కడ లేని మోటూరి వారి రామాలయం అంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయటమెంటని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు రావులపాలెం మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ కు మోటూరి వారి రామాలయం అంటూ రాజకీయ నాయకుల ఫొటోలతో నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తు 30/12/2024 సోమవారం రాత్రి మోటూరి వారు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు..
ఈతకోట గ్రామ పంచాయతీ వీధిలో ఉన్నది ప్రభుత్వం సుమారు 3 లక్షల రూపాయలతో 2006-2008 సంవత్సరంలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ అది.
ఈ ప్రభుత్వ కమ్యూనిటీ హాల్ కి ఈ ఏడాది 3/5/2024 శుక్రవారం నాడు హాల్ ప్రక్కనున్న గంద్రోతు వీర గోవిందరావు గారి ఇంటి నుండి మోటూరి దుర్గారావు %ం% వెంకటస్వామి గారు కమ్యూనిటీ హాల్ తాళలను పట్టుకెల్లి ఎన్నికల కోడ్ అమలులో ఉండగా మోటూరి వారి శ్రీకోదండ రామాలయం అంటూ స్టిల్ అక్షరాలతో పేర్లను ఏర్పాటు చేశారు.
అప్పుడు విషయం తెలుసుకున్న స్థానికులు అప్పటి కొత్తపేట ఆర్డీఓ. జి. వి. వి సత్యనారాయణ గారికి. డిఎస్పీ కె. వెంకటరమణ గారికి ఫోన్లో పిర్యాదు చేశారు. దౌర్జన్యంగా తాళాలు పట్టుకెల్లి ఇప్పటికి వారికి అందజేయ్యాలేదు. అందజేయ్యకపోవడంతో గంద్రోతు వీరగోవిందరావు గారు తాళాలను ఇప్పించి. మోటూరి వారి ఇంటి పేర్లను తొలగించాలని భవిష్యత్తులో ఎవరు కూడా కమ్యూనిటీ హాల్ కి ఎవరి ఇంటి పేర్లు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులు పిర్యాదు చేశారు .ప్రభుత్వం భవనానికి పెట్టిన మోటూరి వారి ఇంటి పేర్లను. శిలపలకం ఉన్న ఫొటోలను తీసి స్థానికులు ఉన్నత అధికారులకు వాట్సాప్ ద్వారా పంపారు .ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ కు మోటూరి వారి శ్రీకోదండ రామాలయం






అని మోటూరి వారి ఇంటి పేరును పెట్టడం ఏంటని ఆర్డీఓ గారికి డిఎస్పీ గారికి చుట్టుపక్కల వారు పిర్యాదు చేయడంతో ప్రభుత్వ భవనానికి పెట్టిన మోటూరి వారి ఇంటి పేర్లను తొలగించాలని అప్పటి రావులపాలెం ఎంపిడిఓ. ఎన్నికల అధికారి.ఎ శ్రీనివాస్ గారికి ఆర్డీఓ గారు.రావులపాలెం
సిఐ. ఆంజినేయులు గారికి డిఎస్పీ గారు ఉన్నత అధికారులు ఆదేశాలు ఇచ్చారు.అదే రోజు రాత్రి ఎంపిడిఓ. సిఐ గారు పంచాయతీ వీధిలోని కమ్యూనిటీ హాల్ వద్దకు చేరుకుని అక్కడ గుమిగుడిన మోటూరి వారిని చెల్లచెదురు చేశారు అధికారులు రాకతో మోటూరి వారు కొంతమంది చెల్లచెదురుగా జారుకున్నారు. ప్రభుత్వం నిర్మించిన శిలఫలకమున్న కమ్యూనిటీ హాల్ కి మోటూరి వారి ఇంటి పేరును పెట్టటం ఏంటని అక్కడున్న మోటూరి వారిని సిఐ ఆంజనేయులు గారు. ఎంపిడిఓ శ్రీనివాస్ గారు అడిగారు.ఇది మా రామాలయం అంటారు మేం మూడు నాలుగు లక్షల రూపాయలు ఖర్చులు చేశాము మోటూరి వారి రామాలయం అని పిలుస్తారు అని పేరు పెట్టుకున్నామన్నారు.అప్పుడు అప్పటి సిఐ ఆంజనేయులు గారు ఎంపిడిఓ శ్రీనివాస్ గారు ప్రభుత్వం నిర్మించిన భవనానికి ఎవరి ఇంటి పేర్లు పెట్టకూడదు అంటూ వారించి అప్పటి గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి.బి.వి.వి. ఎస్ ఎన్ మూర్తి గారికి .మోటూరి ఇంటి పేర్లను తొలగించమని వారిపై చర్యలు ఆదేశాల ఇచ్చారు. మరుసటి రోజున ఇంటి పేర్లను తొలగించడంతో సద్దుమనిగింది అనుకుంటున్న తరుణంలో. ఎన్నికల లెక్కింపు అయిన తర్వాత ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రమాణ స్వీకారం సందర్భంగా జనసేన అధినేత ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఫొటో పలువురి రాజకీయ నాయకులు ఫొటోలను అడ్డుపెట్టుకుని గ్రామంలో ఎక్కడ లేని మోటురివారి రామాలయం అని పేరును మెన్షన్ చేసి శుభాకాంక్షలు తెలిపుతూ మోటూరి వారు జూన్ నెలలో ఈ కమ్యూనిటీ హాల్ భవనం వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి గొడవలు దిగారు.కొంతమంది యువకులను రెచ్చగొట్టి ఇది ప్రభుత్వం భవనం కాదు ఇది మా మోటూరి వారి రామాలయం. ఇది మా అడ్డా అంటూ గొడవలు సృష్టిస్తున్నారు. ప్రభుత్వ నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనంకు మోటూరి వారి ఇంటి పేరు పెట్టడం ఏంటని ప్రశ్నించిన పిర్యాదుదారులను దుర్భషాలాడుతూ బూతులు తిడుతూ చంపేస్తామంటూ దారుణంగా ప్రవర్తించి గొడవలకు దిగుతున్నారు. మోటూరి వారు ఇంటి పేరును వాడుకోవడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఫొటోని కొంతమంది రాజకీయ నాయకుల ఫొటోలను అడ్డుపెట్టుకుంటూ మోటూరి వారి రామాలయం అని మోటూరి వారి ఇంటి పేరు కోసం పవన్ కళ్యాణ్ గారిని స్థానిక ప్రజాప్రతినిధులను రాజకీయనాయుకులవారిని ఇందులోకి లాగుతు మోటూరి వారి ఇంటి పేరుతో మోటూరి వారి రామాలయం అంటూ రాజకీయం సృష్టిస్తున్నారు ఆ ఇంటి పేర్లు వారిలో కొంతమంది ఇది తప్పు అని మందలిస్తున్నారు.అయినగాని మొటూరు వారు రాత్రి వేళల్లో 9 టు 9:30 సమయంలో ఇది మా మోటూరి వారి రామాలయం




అని ప్రతీ రోజు న్యూసెన్స్ చేస్తున్నారు తప్పుగా ప్రవర్తిస్తున్న మోటూరి వారికి ఓట్ల కోసం కొంతమంది రాజకీయ ముసుగులో వారికి వత్తాసు పలకడంతో వివాదాలు ముదురుతు న్నాయి..దింతో మోటూరి వారు వారి అండదం డలను చూసుకుని పెట్రిగిపోతున్నారు. సంక్రాంతి ఉగాది పండుగల సమయంలో గ్రామ దేవత పండుగలు జరుగుతున్నప్పుడు కొంతమంది మోటూరి వారి యువకులు పెద్దలు తంట్లు పెట్టిసి ఊసుగొలుపుతు గొడవలు సృష్టిస్తున్నారు ఈ కమ్యూనిటీ హాల్ వద్దకు ఇదివరకు ఎప్పుడు కూడా మోటూరి వారు వచ్చి కూర్చున్న దాఖలాలు లేవు. ఇద్దరు ముగ్గురు పూర్వపు పెద్దలు తప్ప.
ఈ మధ్య కాలంలోనే 2023-24లోనే కొంతమంది మోటూరి వారు వారి యువకులను ఊసుగొలిపి ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనం వద్ద కూర్చుని లంకెలు పెడుతూన్నారు . ఇది మాది.ఇది మా మోటూరి వారి రామాలయం.ఇది మా స్థలం. ఇది మా అడ్డా అని మోటూరి వారు మోటూరి వారి రామాలయం అని చుట్టుపక్కల వారిని రెచ్చగొడుతూ గొడవలు సృష్టిస్తున్నారు..ఇది ఇలాగే ముదిరితే ప్రశాంతంగా వాతావరణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ఉంది గ్రామంలోని ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ వద్ద పరిస్థితి...ఎన్నికల కోడ్ ఉల్లంఘించడంతో మోటూరి వారిలోని కొంతమంది పేర్లు నమోదు అయ్యిఉన్నాయి..
ఇకకైనా ఈ శాఖలకు సంభందించిన ఉన్నత అధికారులు కమ్యూనిటీ హాల్ వద్ద జరుగుతున్న మోటూరి వారి రామాలయం అనే పేరుతో చుట్టుపక్కల ఫ్లెక్సీలను గాను గ్రామంలో మైక్ లో ప్రచారం కానీ మోటూరి వారి రామాలయం అంటూ పబ్లిసిటీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కమ్యూనిటీ హాల్ కు భవిష్యత్తులో ఎవరి ఇంటి పేర్లను పెట్టకుండా.ప్రభుత్వం నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనంకు కమ్యూనిటీ హాల్ అనే పేరును ఏర్పాటు చెయ్యాలని చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు. ఇది ప్రజలందరికి సంభందించిన కమ్యూనిటీ హాల్ అని ప్రజలందరికి ఉపయోగ పడేలా పూర్వం తాళం ఎవ్వరి వద్ద ఉండో వారికి తాళం అప్పచెప్పాలని కోరుతున్నారు

# నామకరణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**మంథని, రవీందర్ నేత, జనవరి -02 (న్యూస్ 9):** మంథని పట్టణం మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో బూర్ల మల్లేశ్వరి - శ్రీనివాస్ మనవని నామకరణ మహోత్సవం లో పాల్గొని బాబును ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు పాల్గొన్నారు.

# రాంపల్లి రవి కి జన్మదిన శుభాకాంక్షలు

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -02 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ%శీ% కమన్పూర్ మండలం రొంపికొండ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాంపల్లి రవి జన్మదిన%శీ% సందర్భంగా మంథని పట్టణంలోని రాజాగృహాలో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఈ కార్యక్రమంలో తగరం శంకర్ లాల్, పూదరి సత్యనారాయణ గౌడ్, అయ్యప్ప స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

# మహా పాదయాత్ర చేసిన అయ్యప్ప స్వాములను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ - శైలజ దంపతులు





**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -02 (న్యూస్ 9):** మంథని పట్టణంలోని ఎడ్ల రమేష్ గురుస్వామీ, జంబొజు సాయి స్వాములను అయ్యప్ప మాల ధరించి 48 రోజుల పాటు మహా పాదయాత్ర ద్వారా శబరిమలై వెళ్లి అయ్యప్ప స్వామి నీ దర్శించుకుని వచ్చిన సందర్భంగా స్వాములను మంథని పట్టణంలోని రాజాగృహ లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్- శైలజ దంపతులు మెమొంటో లు బహుకరించి, శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తో పాటు కౌన్సిలర్ కాగితపు సమ్మయ్య, తగరం శంకర్ లాల్ , రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సహాయకులు ఆకుల చంద్రశేఖర్



**మంథని / పెద్దపల్లి, జనవరి-02 (న్యూస్ 9):** మంథని నియోజకవర్గంలో 443 చెక్కులకు 2 కోట్ల 72 లక్షలు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. మంత్రి ఆదేశాల మేరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , అనారోగ్యంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి... తదితరులకు మంత్రి క్యాంపు కార్యాలయం మంథని లో చెక్కులను అందజేశారు.

# హమాలి కార్మికుల నిరవధిక సమ్మెకు ప్రజాసంఘాల మద్దతు



**వర్ధన్నపేట, జనవరి 2 (న్యూస్9)**వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలో సివిల్ సప్లయిస్ గోడౌన్ వద్ద సమ్మె చేస్తున్న హమాలీ కార్మికుల సమ్మెకు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సివిల్ సప్లయిస్ హమాలీలను కార్మికులుగా గుర్తించకుండా శ్రమదోపిడీకి పాల్పడుతుందని అన్నారు అనేక పోరాటాల ఉద్యమాల తరువాత ప్రభుత్వము గత 15 సంవత్సరాల క్రితము యూనియన్లతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందపకారం ప్రతి రెండు సంవత్సరాల ఒకసారి హమాలిరెట్లు పెంచి అమలు చేస్తామని అంగీకరించి అమలు చేయకుండా దాటువేయడం ప్రభుత్వము కార్మికుల పట్ల కాలయాపన చేస్తుంది డిసెంబర్ 18న వందలాదిమంది హమాలీ కార్మికులు రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్యాలయాన్ని ముట్టడించిన వెంటనే జీవో విడుదల చేసి పెరిగిన హమాలిరేట్లను బకాయిలతో సహా చెల్లించాలని ప్రభుత్వానికి చెప్పినప్పటికీ జీవో విడుదల చేయకపోతే 1. జనవరి 2025 నుండి నిరవధిక సమ్మె చేస్తామని హమాలీ కార్మికులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన స్పందించగా పోవడం విడ్డూరంగా ఉంది ఇప్పటికైనా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసి హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే వామపక్ష ప్రజాతంత్ర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టి.ఎం.ఆర్. పి. ఎస్. రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య మాదిగ. తెలంగాణ అంబేద్కర్ జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు జలగం బిక్షపతి హమాలీ కార్మికులు. జలగం మోహన్ కొండేటి శీను జలగం రవి వెలమకంటి భుజంగం జలగం స్వామేలు బరిగేలా ప్రకాశం జనగాం సుమన్ కొండేటి సంపత్ గుండె వెంకన్న అయిత రాజు కొండేటి శ్రీకాంత్ జలగం సుమన్ కొండేటి రవి ఉప్పునూతల శ్రీను తిరుపతి సమ్మక్క కత్తుల రాజు కొండబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కోదండ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**వర్ధన్నపేట, జనవరి 2 (న్యూస్ 9)**
నిరంతరం రైతు సంక్షేమం కోసం పరితపిస్తూ ఎన్నో ఏళ్లుగా అనేక పోరాటాలు సాగిస్తూ గెరిపేనా ఓవటమైన రైతుల సంక్షేమమే నా జీవితం అంటూ రైతులందరికీ స్ఫూర్తినిస్తూ ముందుకు సాగుతున్న మన వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాను ఇచ్చారు వరంగల్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు స్వీట్ తినిపించారు.ఇ కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకిట అన్వేష్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ దొండపాటి ఆదిరెడ్డి మరియు వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు మాజీ ఎమ్మెల్సీ రాము నాయక్ రైతు కమిషన్ మెంబర్ సునీల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్జున అవార్డుకు ఎంపికైన జీవంజి జీప్తికి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**వర్ధన్నపేట, జనవరి 2 (న్యూస్ 9)**
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పురస్కారాలలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి పారా అథ్లెటిక్ మూడవ స్థానం సాధించిన సందర్భంగా కేంద్ర క్రీడల శాఖ అర్జున అవార్డుకు ఎంపిక చేసిన తర్వాత సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన మరియు నా వర్ధన్నపేట నియోజకవర్గం పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు అని తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

# చంద్రబాబు అన్ని వర్గాలకు మోసం : వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**అమరావతి :** ఏపీలో ఏడు నెలల చంద్రబాబు పాలన ప్రజలను ఏడిపించే పాలనగా కొనసాగిందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చ కపోవడంతో 2024 వెన్నుపోటు నామ సంవత్సరంగా మిగులుపోతుందని పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఎద్దేవా చేశారు. 50 శాతానికి పైగా ఉన్న మహిళలను నట్టేట ముంచారని అన్నారు. దేశంలోనే ముఖ్యమంత్రుల్లో అత్యంత సంపన్న చంద్రబాబు అన్ని వర్గాలకు మోసం : వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఏపీలో ఏడు నెలల చంద్రబాబు పాలన ప్రజలను ఏడిపించే పాలనగా కొనసాగిందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆరోపించారు.

# గర్ల్స్ హాస్టల్ బాత్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరా.. విద్యార్థినుల ఆందోళన

**హైదరాబాద్:** మేడ్చల్‌లోని ఓ ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. కాలేజీ గర్ల్స్ హాస్టల్ బాత్‌రూమ్‌లలో రహస్య కెమెరాలు అమర్చి వీడియోలు తీస్తున్నారని విద్యార్థినులు ఆందోళనకు దిగారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో పనిచేసే వంట సిబ్బందిపై అనుమానం వ్యక్తం చేశారు. వీడియోల ఘటనపై కాలేజీ యాజమన్యం వెంటనే స్పందించాలని నిరసన వ్యక్తం చేస్తున్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు కాలేజీ వద్దకు చేరుకున్నారు. అనుమానితుల వద్ద 11 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# డ్యూటీ విషయంలో ఇద్దరు పోలీసుల మధ్య గొడవ.. వీఆర్‌కు అటాచ్

**సూర్యాపేట:** పోలీస్ శాఖలో క్రమశిక్షణ కొరవడుతున్నది. వివాహేతర సంబంధాలు, అవినీతి ఆరోపణలు, ఆత్మహత్యల వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండంతో శాఖ పరువుతీస్తున్నాయి. బుధవారం కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పీఎస్‌లో విధుల విషయంలో ఇద్దరు పోలీసులు గొడవపడ్డారు. కానిస్టేబుల్ రవి నాయక్, హోంగార్డు శ్రీనివాసులు మధ్య డ్యూటీ విషయమై ఇటీవల తగాదా జరిగింది. విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. వారిద్దరిని వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.




ఇక హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్య, పిల్లలను వేధిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు ముందుగానే లీవ్ పెట్టాడు. బుధవారం ఉదయం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వారిని బయటకు పంపి తలుపులు వేసుకుని ఉరేసుకున్నాడు.అదేవిధంగా ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తన భార్యతో సీఐ డానియేల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి నల్లగొండ ఎస్పీ రమేశ్ చంద్ర పవార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. జ్యోతి అనే మహిళ నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా పనిచేస్తున్న తన భర్త మహేందర్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవడం లేదని, తమకు కారుణ్య మరణం ప్రసాదించాలంటూ ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగింది.అదేవిధంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట కానిస్టేబుల్ శ్రితితోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గతేడాది డిసెంబర్ 26న చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిమధ్య సాన్నిహిత్యమే బలవన్మరణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న కారణంతో గతేడాది సెప్టెంబర్‌లో జగిత్యాల జిల్లా రాయికల్ ఎస్సై అశోక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలతోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏఎస్సై కూడా సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా బయటపడుతుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అవినీతి ఆరోపణలు, భూవివాదాలతో పోలీసు శాఖ సతమతం అవుతున్నది.

# డయాబెటిస్ ఉన్నవారికి కాకరకాయలు చేసే మేలు అంతా ఇంతా కాదు..!



**హైదరాబాద్:**కాకరకాయలు అంటే సహజంగానే చాలా మందికి ఇష్టం ఉండవు. వీటిని తినేందుకు అందరూ అయిష్టతను ప్రదర్శిస్తు ంటారు. కాకరకాయలతో మనం తరచూ పలు రకాల వంటలను చేస్తుంటాం. వేపుడు, టమాటాలతో కలిపి వండుకోవడ లేదా పులుసు పెట్టుకోవడం చేస్తుంటాం. అయితే వాస్తవానికి డయాబెటిస్ ఉన్నవారికి కాకరకాయ చేసే మేలు అంతా ఇంతా కాదు. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. షుగర్ ఉన్నవారు కచ్చితంగా రోజూ కాకరకాయలను తినాల్సి ఉంటుంది. అయితే వీటిని తినడం ఇష్టం లేకపోతే కనీసం జ్యూస్ రూపంలో అయినా తాగాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. కాకరకాయ డయాబెటిస్‌ను అదుపు చేయడంలో అద్భుతంగా పనిచేస్తుందని వారు అంటున్నారు.కాకరకాయల్లో చరాంతిన్ అనే సహజసిద్ధమైన స్టెరాయిడ్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. కాకరకాయల్లో ఓలినాలిక్ యాసిడ్ గ్లూకోసైట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. క్లోమగ్రంథి ఇన్సులిన్‌ను సరిగ్గా ఉత్పత్తి చేసేలా చేస్తాయి. దీని వల్ల రక్తంలో ఉన్న షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కనుక కాకరకాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. డయాబెటిస్ ఉన్నవారు తప్పనిసరిగా రోజూ వీటిని తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. కాకరకాయ జ్యూస్‌ను రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగినా చాలు షుగర్ లెవల్స్‌ను అదుపు చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. రక్తంలో ఉన్న అధిక చక్కెర స్థాయిలను మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ కాకరకాయలు అద్భుతంగా పనిచేస్తాయి.అధిక కొలెస్ట్రాల్‌కు..అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్న వారు రోజూ కాకరకాయను తింటుంటే ఫలితం ఉంటుంది. శరీరంలో ఉండే ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్) తగ్గిపోతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. కాకరకాయల్లో అనేక రకాల బి కాంప్లెక్స్ విటమిన్లు కూడా ఉంటాయి. ఈ విటమిన్ల లోపంతో బాధపడుతున్నవారు రోజూ కాకరకాయ జ్యూస్‌ను తాగితే ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. దీని వల్ల కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీల్లో ఉండే స్టోన్స్ కరిగిపోతాయి. మూత్రాశయ ఇన్ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు.లివర్ సమస్యలకు..లివర్ సమస్యలు ఉన్నవారు రోజూ కాకరకాయను తినడం లేదా దాని జ్యూస్‌ను తాగడం చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. కాకరకాయ జ్యూస్‌ను సేవించడం వల్ల జీర్ణ వ్యవస్థ క్లీన్ అయి పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఉండవు. అందువల్ల కాకరకాయలను తరచూ తింటుండాలి.

# 40 ఏళ్ల తర్వాత 377 టన్నుల వ్యర్థాల తరలింపు

మధ్యప్రదేశ్ : తాజాగా అంటే.. బుధవారం (జనవరి 1న) రాత్రి యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి దాదాపు 377 టన్నుల (ఒక టన్ను అంటే వెయ్యి కేజీలు) విషపూరిత వ్యర్థాలను పారవేయటం కోసం తీసుకెళ్లిన వైనం వెలుగు చూసింది.
ఇప్పుడు మీరు చదివే సమాచారం విన్నంతనే ఉలిక్కిపడతారు. నిజంగా జరిగిందా? అసలు ఇది కరెక్టేనా? అలా ఎలా సాధ్యం? వ్యవస్థలు మరీ ఇంతలా వ్యవహరిస్తాయా? లాంటి బోలెడన్ని ప్రశ్నలు తలెత్తుతాయి. అయితే.. ఇలాంటివి మనకు మాత్రమే సాధ్యమని చెప్పాలి. ఇంతకూ విషయంలోకి వెళితే.. నాలలుగు దశాబ్దాల క్రితం మధ్యప్రదేశ్ లోని భోపాల్ గ్యాస్ దుర్ఘటన జరగటం తెలిసిందే. ఈ దుర్ఘటన అనంతరం టన్నుల కొద్దీ పేరుకుపోయిన విష వ్యర్థాల తరలింపు జరిగిందా? అంటే లేదట.తాజాగా అంటే.. బుధవారం (జనవరి 1న) రాత్రి యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి దాదాపు 377 టన్నుల (ఒక టన్ను అంటే వెయ్యి కేజీలు) విషపూరిత వ్యర్థాలను పారవేయటం కోసం తీసుకెళ్లిన వైనం వెలుగు చూసింది. భోపాల్ కు 250 కిలోమీటర్ల దూరంలోని ధార్ జిల్లాలో పితంపూర్ పారిశ్రామిక వాడకు 12 సీల్డ్ కంటైనర్ ట్రక్కుల్లో ఈ విషపూరిత వ్యర్థాల తరలింపు జరిగింది.నిజానికి ఈ విష వ్యర్థాల తరలింపుపై సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ..



అదిప్పటివరకు వాస్తవ రూపం దాల్చలేదు. భోపాల్ లోని యూనియన్ కార్బైడ్ వ్యర్థాలను తొలగించనందుకు మధ్యప్రదేశ్ హైకోర్టు ఇటీవల తన అసంత్రప్తిని వ్యక్తం చేసింది. అక్కడి విషపూరిత వ్యర్థాలను తరలించటానికి నాలుగు వారాలు గడువు విధించింది. ఒకవేళ తమ ఆదేశాల్ని పాటించకపోతే ధిక్కార చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాన్నిహైకోర్టు హెచ్చరించటంతో కానీ.. వ్యర్థాల తరలింపు సాధ్యమైంది. ఇదిలా ఉంటే.. ఈ వ్యర్థాలు ఎంత విషపూరిత అన్నది అర్థం చేసుకోవటంలో విఫలమైనట్లుగా చీఫ్ జస్టిస్ ఎస్ కే కైట్.. జస్టిస్ వివేక్ జైన్ లతో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. పితంపూర్ లోని వ్యర్థ పదార్థాల యూనిట్ లో తొలుత కొంత వ్యర్థాలను కాల్చేస్తామని.. వాటిలో ఇంకా ఏదైనా హానికరమైన పదార్థం మిగిలి ఉందా? లేదా? అని తెలుసుకోవటానికి అవశేషాలను పరీక్షిస్తామని స్వతంత్ర కుమార్ సింగ్ వెల్లడించారు.విషపూరిత మూలకాల జాడలు లేవని నిర్ధారించిన తర్వాతే ఈ బూడిదను మట్టిలోకి.. నీటిలోకి చేరకుండా పూడ్చి వేస్తామన్నారు. మరోవైపు ఈ వ్యర్థాలను కాల్చివేయటం వల్ల సమీప గ్రామాల్లోని మట్టి.. భూగర్భ జలాలు.. నీటి వనరులు కలుషితమవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. 2015లో పీతాంపూర్ లో ప్రయోగాత్మకంగా 10 టన్నుల వ్యర్థాలను కాల్చివేసే సమయంలో ఆందోళన వ్యక్తమైంది. తాజాగా కూడా ఈ వ్యర్థాల తరలింపుపై పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.మరోవైపు.. ఈ వ్యర్థాల తరలింపునకు 12 కంటైనర్ ట్రక్కులు వినియోగించారు. వ్యర్థాలను ప్యాక్ చేసి ట్రక్కుల్లో లోడ్ చేయటానికి అరగంట చొప్పున షిఫ్టులో సుమారు వంద మంది పని చేసినట్లుగా చెబుత్నున్నారు. ఈ సిబ్బంది ఆదివారం నుంచి పని మొదలు పెట్టి.. బుధవారంతో పూర్తి చేశారు. విష వ్యర్థాల తరలింపునకు వినియోగించిన వాహనాలు ఎక్కడా ఆగకుండా ఉండేలా గ్రీన్ కారిడార్ ను ఏర్పాటు చేశారు. ఈ వాహనాల్లో ఏడు గంటల్లో ధార్ జిల్లాలోని పితంపూర్ పారిశ్రామిక ప్రాంతానికి చేరుకున్నాయి.

# న్యూ ఇయర్ వేళ అమెరికాలో ఉగ్రచర్య? 10 మంది మృతి!



**అమెరికా:** ఈ ఘటన వెనుక ఉగ్రచర్య ఏమైనా ఉందా? అన్న కోణంలో ఎఫ్ బీఐ విచారణ జరుపుతోంది. దుండగుడ్ని టెక్సాస్ కు చెందిన 42 ఏళ్ల షంషుద్దీన్ జబ్బార్ గా అధికారులు గుర్తించారు. కొత్త ఏడాదిలోకి అడుగు పెడుతున్న వేళ.. అగ్రరాజ్యం అమెరికాలో చోటుచేసుకున్న ఒక బీభత్స ఘటన షాకింగ్ గా మారింది. న్యూ ఆర్లీన్స్ లో నిర్వహించిన కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఒక దుండగుడు ఒక పికప్ ట్రక్ తో బీభత్సాన్ని క్రియేట్ చేశాడు. ఈ దారుణ ఘటనలో 10 మంది మృతి చెందగా.. 33 మందికి గాయాలు అయ్యాయి. ఈ ఘటనేపై బోలెడు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఉగ్రచర్యలో భాగంగా ఈ ఘటన జరిగిందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కారణం.. జనంపైకి విచక్షణరహితంగా వాహనాన్ని నడిపిన ఆ కసాయి.. ఆపై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో ఇద్దరు పోలీసులు గాయ పడగా.. ప్రతిగా జరిపిన కాల్పుల్లో సదరు ఆగంతుకుడు హతమయ్యాడు. =ము%ఽ - 40 ఏళ్ల తర్వాత 377 టన్నుల వ్యర్థాల తరలింపు ఈ ఘటన వెనుక ఉగ్రచర్య ఏమైనా ఉందా? అన్న కోణంలో ఎఫ్ బీఐ విచారణ జరుపుతోంది.
దుండగుడ్ని టెక్సాస్ కు చెందిన 42 ఏళ్ల షంషుద్దీన్ జబ్బార్ గా అధి కారులు గుర్తించారు. అతను అమెరికా పౌరుడిగా తేల్చారు. అయితే.. అతడి వాహనంలో ఐసిస్ ఉగ్రవాద సంస్థకు చెందిన జెండా లభించింది. కొత్త సంవత్సరాన్ని పురస్క రించుకొని న్యూఆర్లీన్స్ లోని బార్బన్ స్ట్రీట్ కొత్త సంవత్సర వేడుకలకు ప్రపంచంలోనే ఫేమస్. ప్రతి ఏడాది మాదిరి ఈ ఏడాది కూడా వేలాది మంది ఈ వేడుకులకు తరలివచ్చారు. ఈ దారుణ ఘటనపై ప్రత్యక్ష సాక్ష్యుల కథనం ప్రకారం.. రోడ్డు పక్కన నడిచి వెళుతున్న జనంపైకి వాహనం దూసు కొచ్చిందని.

# 3 గంటలు లేట్ అయితే ఫ్లైట్ రద్దు చేయండి



**హైదరాబాద్:**విమాన సర్వీసుల ఆలస్యంపై తగిన నిర్ణయం తీసుకోవటానికి వీలుగా తాజాగా చేసిన సూచన ఆసక్తికరంగా మారింది.కొత్త సంవత్సరం వేళ.. సరికొత్త సూచన చేసింది పౌర విమానయాన మంత్రిత్వ శాఖ. విమాన సర్వీసుల ఆలస్యంపై తగిన నిర్ణయం తీసుకోవటానికి వీలుగా తాజాగా చేసిన సూచన ఆసక్తికరంగా మారింది. ఆధ్వాన వాతావరణ పరస్థితుల్లో.. ముఖ్యంగా మంచు ఎక్కువగా ఉన్న సమయాల్లో విమానయాన సంస్థలు అప్రమత్తంగా ఉండాలని.. తమ కార్యకలాపాల నియంత్రణ కేంద్రాల్ని మరింత బలోపేతం చేయాల్సిందిగా పేర్కొంది.మూడు గంటలకు మించి ఆలస్యమైతే విమాన సర్వీసుల్ని రద్దు చేయాల్సిందిగా సూచన చేసింది. గడిచిన రెండు నెలలుగా విమానయాన సంస్థలు.. విమానాశ్రయ ఆపరేటర్లతో మంత్రిత్వశాఖ వరుస చర్చల అనంతరం తాజా మార్గదర్శకాల్ని విడుదల చేసింది. దీని ప్రకారం మూడు గంటలకు మించి ఆలస్యమైతే .. విమాన సర్వీసు రద్దు.. ఆలస్యమైన విమానం లోపల ప్రయాణికుల్ని 90 నిమిషాల కంటే ఎక్కువగా కూర్చోపెట్టరాదని పేర్కొంది.ఈ కారణంగా వారికి ఎదురయ్యే అసౌకర్యాన్ని తగ్గించొచ్చని పేర్కొంది. అంతేకాదు.. అలాంటి సందర్భాల్లో రీబోర్డింగ్ ప్రక్రియ సులువుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. మంచు బారిన ఎయిర్ పోర్టుల్లో సమర్థంగా సేవల్ని అందించేందుకు వీలుగా క్యాట్ 2 .. క్యాట్ 3 సిబ్బందిని సరిపడేలా నియమించుకోవాలని కోరింది.అంతేకాదు. విమాన ప్రయాణికులతో విమానయాన సంస్థలు సర్వీసు ఆలస్యం గురించి.. రద్దు అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు షేర్ చేసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది.

# ట్యూషన్ కు వచ్చే కుర్రాడ్ని టీచర్ చెల్లెలు కిడ్నాప్

**హైదరాబాద్:**ఆ కుర్రాడు పదో తరగతి ఫెయిల్ అయ్యాడు. బ్యాలెన్స్ ఉన్న సబ్జెక్టులను క్లియర్ చేసేందుకు ఆ కుర్రాడి తల్లిదండ్రులు ట్యూషన్ లో చేర్పించారు.ఆ కుర్రాడు పదో తరగతి ఫెయిల్ అయ్యాడు. బ్యాలెన్స్ ఉన్న సబ్జెక్టులను క్లియర్ చేసేందుకు ఆ కుర్రాడి తల్లిదండ్రులు ట్యూషన్ లో చేర్పించారు. ఫెయిల్ అయిన సబ్జెక్టులను క్లియర్ చేసేందుకు వెళ్లే ట్యూషన్ లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఎప్పటిలానే ట్యూషన్ కు వెళ్లిన తమ కుమారుడు కనిపించకుండా పోయినట్లుగా అతడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.
దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగు చూశాయి. ట్యూషన్ కు వెళ్లే టీచర్ చెల్లెలు ఈ కుర్రాడ్ని కిడ్నాప్ చేసినట్లుగా పేర్కొన్నారు. దీనికి కారణం పిల్లాడు మైనర్ కాగా.. సదరు ట్యూషన్ టీచర్ చెల్లెలు 23 ఏళ్లు ఉండటమే. చెన్నైలోని ఎంజీఆర్ నగర్ కు చెందిన ఈ పదిహేనేళ్ల కుర్రాడు ట్యూషన్ కు అని చెప్పి డిసెంబరు 16న బయటకు వెళ్లగా.. అప్పటి నుంచి కనిపించలేదు.పోలీసులు ఎంట్రీ ఇచ్చి.. విచారణ జరిపిన తర్వాత కానీ అసలు విషయాలు వెలుగు చూడలేదు. ట్యూషన్ టీచర్ చెల్లులు (23 ఏళు ్లు).. కేకే నగర్ కు చెందిన రాహుల్ అనే వ్యక్తితో కలిసి పుదుచ్చేరికి వెళ్లినట్లుగా గుర్తించారు. దీంతో.. వారెక్కడ ఉన్న విషయాన్ని గుర్తించిన పోలీసులు అక్కడకు వెళ్లగా.. కనిపించకుండా పోయిన బాలుడు కూడా అక్కడే దొరికాడు. పదో తరగతి ఫెయిల్ అయిన కుర్రాడు.. తాను ప్రేమించుకుంటున్నామని.. తమకు సాయం చేసేందుకు రాహుల్ తమతో వచ్చినట్లుగా సదరు యువతి వెల్లడించారు. బాలుడి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ఆమెను అదుపులోకి



తీసుకున్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారింది.

# లోకేష్ మాటే ఫైనల్ !



**అమరావతి :**ఏది ఏమైనా లోకేష్ ని 2029 ఎన్నికల తరువాత ఏపీకి సీఎం గా కూర్చోబెట్టాలని చంద్రబాబు ఒక ప్లాన్ ప్రకారమే ఇదంతా చేస్తున్నారు అని అంటున్నారు.తెలుగుదేశం పార్టీలో ఇపుడు నారా లోకేష్ దే హవా అని అంటున్నారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలలో లోకేష్ దే ఫైనల్ డెసిషన్ గా ఉంటోంది అని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేతగా చంద్రబాబు ఉంటున్నా లోకేష్ మెల్లగా పార్టీ మీద తన పట్టుని బిగించారు. ఆయన పార్టీలో జూనియర్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. లోకేష్ యూత్ వింగ్ అన్నది ఒకటి ఉంది.
అందులో ఉన్న వారే ఫ్యూచర్ లో లోకేష్ తో కలసి ప్రయాణం చేస్తారు అని అంటున్నారు. అంతే కాదు పార్టీలో యువ రక్తం తీసుకుని రావాలని లోకేష్ గట్టిగా భావిస్తున్నారు. ఇక టీడీపీ సభ్యత్వం ఎన్నడూ లేని విధంగా కోటి మార్క్ చేరుకునేలా ఉంది. దాని వెనక లోకేష్ ఉన్నారని అంటున్నారు.ఆయన పట్టుదల పట్టి మరీ రికార్డు స్థాయి సభ్యత్వాలు చేయిస్తున్నారు. గతంలో ఒక టైం పెట్టుకుని అక్కడితో సభ్యత్వాలు నిలుపు చేసేవారు కానీ లోకేష్ మాత్రం మరింత గడువు పొడిగించాలని ఆలోచించి కోటి మార్క్ టార్గెట్ కి పార్టీని రీచ్ చేస్తున్నారు.పార్టీలో ఎవరేమిటి అన్నది కూడా ఆయనకు బాగా అవగాహన ఉందని చెబుతున్నారు. ఇక కేబినెట్ లో ఎక్కువ మంది కొత్త వారు జూనియర్లకు పదవులు ఇవ్వడం వెనక కూడా లోకేష్ మార్క్ ప్లాన్ ఉందని అంటున్నారు. ఇటీవల రాజ్యసభకు సానా సతీష్ బాబుని ఎంపిక చేశారు. ఆయన ఎంపిక అనూహ్యంగా తెర మీదకు వచ్చిందికనీసం మీడియా కూడా అంచనా వేయలేకపోయింది. అలా చివరి నిముషంలో వచ్చిన ఆయన లోకేష్ చాయిస్ అని అంటున్నారు. ఇపుడు చూస్తే కనీసంగా అయిదారుగురు సీనియర్లు ఉండగా విజయానంద్ ని ఏపీ కొత్త చీఫ్ సెక్రటరీగా నియమించడం వెనక కూడా లోకేష్ ఉన్నారని ప్రచారం సాగుతోంది.
విజయానంద్ లోకేష్ మంత్రిగా ఉన్న ఐటీ శాఖకు స్పెషల్ సెక్రటరీగా పనిచేశారు అని అంటున్నారు. దాంతో విజయనంద్ కి లోకేష్ తో మంచి రిలేషన్స్ ఉన్నాయని అందువల్లనే ఆయన పేరుని కొత్త సీఎస్ గా ఎంపిక చేశారు అని అంటున్నారు.ఇవే కాదు ప్రభుత్వంలో జరిగే అనేక నిర్ణయాల వెనక లోకేష్ ప్రభావం ఉంటోందని అంటున్నారు. చంద్రబాబు తాను సీఎం గా ఉండగా అమరావతి రాజధానికి ఒక రూపు తీసుకుని రావడంతో పాటు పోలవరం నిర్మాణం పూర్తి చేయాలని చూస్తున్నారు. ఈ రెండింటి మీదనే బాబు ఫుల్ ఫోకస్ పెట్టేస్తున్నారు దాంతో మిగిలిన విషయాలు లోకేష్ చూసుకుంటున్నారని వాటిని మోనిటరింగ్ చేయడం వరకే బాబు పరిమితం అవుతున్నారని అంటున్నారు. ఏది ఏమైనా లోకేష్ ని 2029 ఎన్నికల తరువాత ఏపీకి సీఎం గా కూర్చోబెట్టాలని చంద్రబాబు ఒక ప్లాన్ ప్రకారమే ఇదంతా చేస్తున్నారు అని అంటున్నారు.లోకేష్ కి అటు పార్టీలో ఇటు ప్రభుత్వంలో చంద్రబాబు ఫ్రీ హ్యాండ్ ఇస్తున్నారని చెబుతున్నారు. 2029 లో మరోసారి టీడీపీకి అధికారం బాబుకు చాలా ముఖ్యం. బాబు ఐదవసారి సీఎం అయితే కాబోరని ఆ ప్లేస్ లో లోకేష్ తొలిసారి సీఎం అవుతారని అంటున్నారు. దానికి సంబంధించిన పూర్వరంగం అయితే సిద్ధం అవుతోంది అని అంటున్నారు. మొత్తానికి సీనియర్ ఆఫీసరులు ఐఏఎస్ ఐపీఎస్ అఫీసరులు ఇలా టోటల్ అధికార యంత్రాంగం మీద కూడా లోకేష్ కి పూర్తి అంటున్నారు.

# విచారణలో పేర్ని జయసుధ ఏం చెప్పారు?

**అమరావతి :**ఈ సందర్భంగా ఆమెను రెండున్నర గంటల పాటు విచారించారు. ఎప్పటిలానే చాలా విషయాలు తనకు తెలీవని.. గుర్తు లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది.రేషన్ బియ్యం మాయం కేసులో ప్రధాన నిందితురాలిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధ బందరు తాలుకా పోలీసుస్టేషన్ కు హాజరు కావటం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమెను రెండున్నర గంటల పాటు విచారించారు. ఎప్పటిలానే చాలా విషయాలు తనకు తెలీవని.. గుర్తు లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే.. ప్రధానంగా ఆమె ఒక కొత్త వాదనను తెర మీదకు తీసుకొచ్చారు.తనకు ఆరోగ్యం సరిగా లేని కారణంగా.. రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచే గోదాము నిర్వహణకు సంబంధించిన బాధ్యతల్ని గోదాము మేనేజర్ మానస్ తేజ చూస్తుంటాడని.. తనకు తెలీకుండానే బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లుగా ఆమె చెప్పినట్లుగా తెలుస్తోంది. తప్పును మేనేజర్ మీదకు తోసేసే




ప్రయత్నం జరిగినట్లుగా చెబుతున్నారు. అయితే.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే కొందరిని అదుపులోకి తీసుకోవటం తెలిసిందే.వారిని విచారించిన వేళలో.. చెప్పిన అంశాలను ప్రశ్నల రూపంలో పేర్ని జయసుధను అడగ్గా.. తనకు తెలీదని.. గుర్తు లేదంటూ చెప్పినట్లుగా తెలుస్తోంది. పోలీసుల విచారణకు ఆమె సహకరించినట్లుగా చెబుతున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. పోలీసు విచారణ వేళ జయసుధ వచ్చిన వాహనం వివాదాస్పదంగా మారింది. కారణం.. పోలీసు విచారణకు ఆమె నగర మేయర్ వాహనాన్ని వినియోగించారు. ఈ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పోలీసు విచారణకు హాజరు కావాలంటూ డిసెంబరు 31 రాత్రి జయసుధ ఇంటికి పోలీసులు వెళ్లటం.. ఆమె అక్కడ లేకపోవటంతో గురువారం విచారణకు రావాలంటూ ఇంటి గోడకు నోటీసులు అంటించటం తెలిసిందే. ఈ నేపథ్యంలో నగర మేయర్ కారులో విచారణకు జయసుధ హాజరయ్యారు. ప్రభుత్వ వాహనాన్ని ఇలా ఎలా వాడతారు? అన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.మాజీ మంత్రి సతీమణి అయిన పేర్ని జయసుధ పోలీసు స్టేషన్ కు వచ్చిన వేళ.. ఆమె వెంట మేయర్.. డిప్యూటీ మేయర్.. కార్పొరేటర్లు.. లాయర్లు.. పార్టీ నాయకులు పోలీసు స్టేషన్ కు వచ్చారు.

# వెలుగులోకి మరో కొత్త స్కాం.. మనీ పంపించి దోచేస్తున్న కేటుగాళ్లు..



**తమిళనాడు :** ఇటీవల కాలంలో సైబర్ మోసగాళ్లు రోజుకో విధంగా దోచుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. గతంలో ఓటీపీల పేరుతో అనేక మంది అమాయక ప్రజలను లూటీ చేసిన కేటుగాళ్లు.. ఇప్పుడు మరో స్కాంకు తెర లేపారు. అదే జంప్డ్ డిపాజిట్ స్కాం వీరి లక్ష్యం మొబైల్ మనీ యూజర్లు. ప్రధానంగా మొబైల్ ఫోన్ల ద్వారా చెల్లింపులు చేసేవారని వీరు లక్ష్యంగా చేసుకుని దందా చేస్తున్నారు. ఈ కొత్త స్కామ్ గురించి ఇటీవల తమిళనాడు పోలీసుల సైబర్ క్రైమ్ వింగ్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మోసం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ ద్వారా అనధికారిక ఉపసంహరణలను నిర్వహించడానికి వినియోగదారులను చీట్ చేస్తున్నారని తెలిపారు.ఈ స్కామ్ ఎలా పని చేస్తుం దంటే..ముందుగా సైబర్ మోసగాడు ఓ బాధితుడి బ్యాంక్ ఖాతాకు ద్వారా కొంత మొత్తాన్ని, సాధారణంగా రూ. 5,000 పంపిస్తాడు. ఆ తర్వాత బాధితుడు ద్వారా డిపాజిట్ నోటి ఫికేషన్ను అందుకుంటాడు. ఆ క్రమంలో బ్యాంక్ బ్యాలెన్స్ను తనిఖీ చేయడానికి బాధితుడు బ్యాంకింగ్ యాప్ను వెంటనే ఓపెన్ చేస్తే.. మోసగాడు మీ ఖాతా నుంచి పెద్ద మొత్తాన్ని విత్డ్రా చేయమని అభ్యర్థిస్తాడు. ఆ క్రమంలో మీరు ఆ సం దేశం చూడకుండా పిన్ను నమోదు చేయడం ద్వారా అందుకు ఆమోదించబడుతుంది.

# విశాఖలో విషాదం..ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య



**అమరావతి :** ఆర్థిక ఇబ్బందుల కారణంగా విశాఖలో దంపతులు ఆత్మహత్యకుపాల్పడ్డారు. జిల్లాలోని పెందుర్తి మండలం పురుషోత్త పురంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామంలో గత కొన్నేళ్లుగా నివాసముంటున్న దంపతులు సంతోష్ , ఉమ ఆర్థిక ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారు. వాటిని తీర్చే ందుకు స్థోమత లేకపోవడంతో బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.వారి ఇంటిపక్కన ఉండే స్థానికులు గురువారం ఉదయం గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. దంపతుల మృతికి గల పూర్తి కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మృతుల బంధువులకు సమాచారం అందించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్త ఏడాది వేళ ఉలిక్కిపడ్డ అమెరికా.. నిన్న ట్రక్కు బీభత్సం.. ఇవాళ పేలుడు, కాల్పులు




**అమెరికా :** కొత్త ఏడాది వేళ వరుస ప్రమాదాలతో అగ్రరాజ్యం అమెరికా వణికిపోయింది. ఇప్పటికే న్యూ ఓవర్లీన్స్‌లో పికప్ ట్రక్ బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మృతుల సంఖ్య 15కు చేరింది. ఈ ఘటన మరవకముందే మరో రెండు ఘటనలు చోటు చేసుకున్నాయి.
లాస్ వేగాస్ పేలుడు సంభవించింది. అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన ఇంటర్నేషనల్ హొటల్ వద్ద భారీ పేలుడు చోటు చేసుకుంది. హొటల్ వెలుపల ఉన్న టెస్లా సైబర్ ట్రక్కు కారులో ఈ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సుమారు ఏడుగురు గాయపడ్డారు. న్యూ ఓవర్లీన్స్‌లో ట్రక్ బీభత్సం సృష్టించిన గంటల వ్యవధిలోనే ఈపేలుడు సంభవిండచం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రెండు ఘటనలకు లింక్ ఉందని.. ఉగ్రవాద చర్యగా అనిపిస్తోందని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అనుమానం వ్యక్తం చేశారు.న్యూయార్క్ నైట్ క్లబ్‌లో కాల్పులు..ఇక బుధవారం రాత్రి న్యూయార్క్ నైట్ క్లబ్‌లో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. క్వీన్స్ కౌంటీకి చెందిన అమజురా నైట్‌క్లబ్‌లో చోటు చేసుకున్న ఈ కాల్పుల ఘటనలో 11 మంది గాయపడ్డారు. దీని వెనుక ఇద్దరు దుండుగులు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కొత్త ఏడాది వేళ వరుస ఘటనలతో అమెరికా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# మౌలిక వసతులు కల్పించాలని మెడికల్ కాలేజీ విద్యార్థుల ధర్నా




**కుమ్రంభీం ఆసిఫాబాద్ :** కాంగ్రెస్ పాలనో అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసన, ప్రదర్శనలు వ్యక్తమ వుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్‌లోని కళాశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం మెడికల్ కళాశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. యూనిఫామ్‌ని ధరించి కళాశాల ఎదుట బైఠాయించారు. కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు బోధించేందుకు కనీసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేని దుస్థితి నెలకొందని మెడికల్ విద్యార్థులు ఆరోపించారు.మొదటి సంవత్సరం విద్యార్థులకు సరైన హాస్టల్ వసతి కూడా లేదని, కనీసం తాగేందుకు మంచినీళ్లు కూడా హాస్టల్‌లో ఏర్పాటు చేయటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ అడిగేందుకు ప్రయత్నిస్తే విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్‌లో ప్రారంభం కావాల్సిన మెడికల్ కళాశాల తరగతులు డిసెంబర్లో ప్రారంభించి తమ రెండు నెలల కాలం వృథా చేశారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాలలో సరిపడా ప్రొఫెసర్లను నియమించాలని, హాస్టల్లో విద్యార్థుల కోసం కనీస వసతులైన కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# మహా కుంభమేళాలో భక్తులే లక్ష్యంగా బెదిరింపులు.. అప్రమత్తమైన యూపీ పోలీసులు



**ఉత్తరప్ర దేశ్:** జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళా ఉత్తరప్ర దేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంత ర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయా గ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు.కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న
ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకా శం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చే స్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పా టవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# చెట్టును ఢీ కొట్టిన ఆటో 15 మందికి గాయాలు.. మెదక్ జిల్లాలో ఘటన




**మెదక్ :** కారును తప్పించబోయి ఓ ఆటో చెట్టును ఢీ కొట్టడంతో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఆటో చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ ప్రమాణ స్వీకారం



**కేరళ :** బీహార్, కేరళ రాష్ట్రాలకు కొత్తగా నియమితులైన గవర్నర్లు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ కేరళ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ తాజాగా బీహార్ గవర్నర్‌గా ప్రమాణం చేశారు. అదేవి ధంగా ఇన్ని రోజులూ బీహార్ గవర్నర్ పని చేసిన రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కేరళ గవ ర్నర్‌గా గురువారం ప్రమాణం చేశారు. దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మిజోరం గవర్నర్‌గా జనరల్ విజయ్ కుమార్ సింగ్, మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను నియమించింది. ఈ మేరకు గత నెల 24న రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా గవర్నర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

# ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సేవలకు ఎన్నారై నుంచి రూ.10వేలు వసూలు.. పోర్టర్ లైసెన్స్ రద్దు



**ఢిల్లీ :** నడవలేని స్థితిలో ఉన్న వారికి, వృద్ధులకు రైల్వే స్టేషన్లలో వీల్‌చైర్ సదుపాయం ఉచితంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే, ఓ ఎన్నారైకు వీల్‌చైర్ సేవలు అందిం చినందుకు గానూ ఓ పోర్టర్ రూ.10 వేలు వసూలు చేసిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన డిసెంబర్ 28వ తేదీన చోటు చేసుకుంది. ఈ వ్యవహారంపై నార్తర్న్ రైల్వే తీవ్రంగా స్పందించింది. సదరు పోర్టర్ లైసెన్స్‌ను రద్దు చేయడంతోపాటు విచారణకు ఆదేశించింది. అంతేకాకుండా ఎన్నారై ప్రయాణికుడి నుంచి వసూలు చేసిన డబ్బుల్లో 90 శాతం వెనక్కి ఇచ్చేయాల్సిందిగా ఆదేశించింది. ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్‌లో వీల్‌చైర్ సేవలు అందించినందుకు గానూ ఎన్నారై నుంచి పోర్టర్ రూ.10 వేలు వసూలు చేశాడు అయితే, రైల్వే స్టేషన్లలో వీల్‌చైర్ సేవలు ఉచితం అని తెలుసుకున్న ఎన్నారై కుమార్తె పాయల్ రైల్వే అధికారులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదును స్వీకరించిన రైల్వే అధికారులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సదరు పోర్టర్‌ను గుర్తించారు. అతడు వసూలు చేసిన సొమ్ములో 90 శాతం అంటే.. రూ.9వేలు వెనక్కి తీసుకుని ఎన్నారై ప్రయాణికుడికి అందించారు. ఈ మేరకు పోర్టర్ లైసెన్స్‌ను కూడా రద్దు చేశారు. ఇలాంటి ఘటనలు సహించబోమని నార్తర్న్ రైల్వేస్ స్పష్టం చేసింది. పోర్టర్ నుంచి బ్యాడ్జ్‌ను ఢిల్లీ డివిజన్ వెనక్కి తీసుకున్నట్లు వెల్లడించింది. ప్రయాణికుల ప్రయోజనాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేసింది. ఇలాంటి ఘటనలు రైల్వే ప్రతిష్ఠను దిగజారుస్తాయని, ప్రయాణికుల నమ్మకాన్ని వమ్ముచేస్తాయని పేర్కొంది. ఇలాంటి సమస్యలు ఏవైనా ఎదురైతే 139 ద్వారా తమకు ఫిర్యాదు చేయాలని ప్రయాణికులకు సూచించింది.

## ఒక్కడినే ప్రేమించిన ఇద్దరు అమ్మాయిలు.. విషయం తెలిసి ఏం చేశారంటే? ఇద్దరు అమ్మాయిలు



**లక్నో:** ఇద్దరు అమ్మాయిలు ఒకే అబ్బాయిని ప్రేమించారు. ఆలస్యంగానైనా విషయం వారికి తెలిసింది. ఇంకేముంది నా లవర్‌ను వల్లో వేసుకుంటావా అంటూ జుట్లుజుట్లు పట్టుకుని కొట్టుకున్నారు. పిడిగుద్దులు గుద్దుకున్నారు. వారిని ఆపేందుకు స్నేహితులు ప్రయత్నించినా ఫలించలేదు. చివరికి పెద్దలు జోక్యం చేసుకుని అతి కష్టంమీద వారిద్దరిని విడిపించిన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బాఘ్‌పట్ జిల్లా సరాయ్ ప్రాంతంలో జరిగింది. సింఘౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని సరాయ్ ప్రాంతంలో ఉన్న ఓ స్కూల్‌కు చెందిన ఇద్దరు అమ్మాయిలు.. అదే పాఠశాలలో చదువుతున్న ఒకే అబ్బాయిని ప్రేమించారు. తామిద్దరం ఒక్కడినే ప్రేమిస్తున్నామని తెలుసుకున్న వారు.. స్కూల్ నుంచి ఇంటికి వెళ్తూ గొడవకు దిగారు. స్కూల్ యూనిఫామ్ ఉన్నామన్న విషయాన్ని మరికి ఒకరిపై ఒకరు పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. జట్లు పట్టుకుని కొట్టుకున్నారు. తోటి విద్యార్థినులు వారిని ఆపేందుకు ప్రయత్నించినా వారి తరం కాలేదు. దీంతో ఇదంతా చూస్తున్న స్థానికులు వారిని విడిపించారు. విషయం తెలుసుకుని నవ్వుకున్నారు. ఇదంతా అక్కడి ఓ షాప్‌లో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకున్నది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. కాగా, అమ్మాయిల గొడవపై సింఘౌలి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో స్పందిస్తూ.. ఇప్పటివరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఈ వీడియో ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, కారణం ఏంటో తెలుసుకుంటామని వెల్లడించారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# 2024లో శ్రీవారి హుండీ ఆదాయం ఎన్ని కోట్లు అంటే?



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల వేంకటేశ్వరస్వామికి భక్తుల సంఖ్యతో పాటు ప్రతియేట హుండీ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. 2024లో స్వామివారిని 2.55 కోట్ల మంది భక్తులు దర్శించుకోగా 99 లక్షల మంది తలనీలాలు సమర్పించు కున్నారు.
భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా టీటీడీకి రూ. 1,365 కోట్లు ఆదాయంవచ్చిందని అధికారులు వెల్లడించారు. 6 కోట్లమందికి అన్న ప్రసాదం అందజేశామని, 12.14 కోట్ల లడ్డూ విక్రయాలు జరిపినట్టు పేర్కొన్నారు. కియోస్క్ మిషన్ ప్రారంభించిన టీటీడీ అడిషనల్ ఈవోటీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఏర్పాటు చేసిన కియోస్క్ మిషన్ ను టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ మిషన్ ను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు తమకు తోచిన మొత్తాన్ని కియోస్క్ మిషన్ లోని క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా సులభతరంగా విరాళం ఇవ్వవచ్చు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, ఐటీ డీజీఎం బి.వెంకటేశ్వర నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోజుకు ఎన్ని కప్పుల కాఫీ తాగితే మంచిది..?



**హైదరాబాద్:** రోజూ ఉదయం నిద్ర లేవగానే చాలా మంది కాఫీ లేదా టీ సేవిస్తుంటారు. అయితే కాఫీ ప్రేమికులు ప్రత్యేకంగా ఉంటారు. ఉదయం నిద్ర లేచాక వెంటనే గొంతులో కాఫీ పడకపోతే కొందరికి తృప్తిగా అనిపించదు. అలాంటి వారికి కాఫీ తాగకపోతే రోజు ప్రారంభం కాదు. చల్లని వాతావరణంలో వేడి వేడి కాఫీ తాగుతుంటే వచ్చే మజాయే వేరు. ఈ క్రమంలోనే కొందరు స్ట్రాంగ్ కాఫీ తాగుతారు. కొందరు చక్కెర ఎక్కువ వేసి తాగుతారు. అయితే డాక్టర్లు చెబుతున్న ప్రకారం కాఫీని రోజూ పరిమిత మోతాదులో తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయట. రోజూ కాఫీని తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని, మన శరీరానికి పలు లాభాలు కలుగుతాయని అంటున్నారు. గుండె ఆరోగ్యానికి..కాఫీలో కెఫీన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది హృదయ సంబంధిత సమస్యలకు ఔషధంగా పనిచేస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. కాఫీలో పలు పోషకాలు కూడా ఉంటాయి. మెగ్నిషియం, పొటాషియం, విటమిన్ ఇ తదితర పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా కాఫీలో ఉంటాయి. కాఫీలో ఉండే విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది గుండె సంబంధ వ్యాధులు రాకుండా చూస్తుంది. అలాగే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. దీంతోపాటు గుండె సమస్యలు రాకుండా చూస్తుంది. కాఫీని రోజూ మోతాదులో తీసుకుంటేనే ఈ లాభాలను పొందగలుగుతారు. అయితే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కాఫీని తాగడం వల్ల ఆందోళన, కంగారు వంటి సమస్యలు కూడా తగ్గుతాయట. ఈ మేరకు ఫరీదాబాద్‌లోని ఏషియన్ హాస్పిటల్ హెడ్ డైటిషియన్ కోమల్ మాలిక్ చెప్పారు. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..కాఫీని తాగడం వల్ల మన మూడ్ కూడా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. డిప్రెషన్ లేదా మానసిక సమస్యలతో బాధపడుతున్నవారు కాఫీ తాగితే ఆయా సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని అంటున్నారు. కాఫీని తాగడం వల్ల మైండ్ రిలాక్స్ అయి మూడ్ మారుతుంది. అలాగే కాఫీలో ఉండే పాలిఫినాల్స్ శరీరంలో వాపులను తగ్గిస్తాయి. ఇక బరువు తగ్గాలనుకునేవారు కూడా కాఫీని తమ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఇక కాఫీని అసలు రోజుకు ఎన్ని కప్పుల వరకు తాగితే మంచిది..? అన్న విషయానికి వస్తే.. వైద్యులు చెబుతున్న ప్రకారం రోజుకు 2 నుంచి 3 కప్పుల వరకు కాఫీని సేవించవచ్చు. అంతకు మించితే మాత్రం ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలగకపోగా సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. కనుక కాఫీని రోజూ నిర్దేశించిన మోతాదులోనే తాగాల్సి ఉంటుంది. కెఫీన్ అధికమైతే..?ఇక కప్పు కాఫీ తాగితే సుమారుగా 100 మిల్లీగ్రాముల మేర కెఫీన్ లభిస్తుంది. మన శరీరానికి రోజుకు 400 మిల్లీగ్రాముల వరకు కెఫీన్ తీసుకోవచ్చు. అంటే సుమారుగా 4 కప్పులు అన్నమాట. కనుక 3 కప్పుల కన్నా మించి కాఫీని సేవించకూడదు. దీంతో శరీరంలో కెఫీన్ పరిమాణం పెరిగిపోతుంది. ఇది ఉండాల్సిన మోతాదులో ఉంటే ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కానీ అధికంగా ఉంటే మాత్రం ఆరోగ్య సమస్యలను తెచ్చి పెడుతుంది. కనుక కాఫీని రోజుకు 2 లేదా 3 కప్పులకు మించి తాగకూడదు. కాఫీని తాగేవారు అందులో చక్కెర కలపకుండా తాగితే మంచిది. బ్లాక్ కాఫీ తాగితే మధుమేహం ఉన్నవారికి మేలు చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్‌ను అదుపు చేయవచ్చు.

# శరద్ పవార్, తన కుమారుడు కలవాలని దేవుడ్ని ప్రార్థించా: అజిత్ పవార్ తల్లి



**ముంబై:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ తల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, తన కుమారుడు మళ్లీ కలవాలని దేవుడ్ని ప్రార్థించినట్లు తెలిపారు. తన ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. కొత్త ఏడాది తొలి రోజైన బుధవారం అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్, పంఢర్‌పూర్‌లోని ప్రసిద్ధ విఠల్, రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు, విడిపోయిన శరద్ పవార్ మధ్య మళ్లీ సయోధ్య కుదరాలని విఠల్ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. 'పవార్ కుటుంబంలో ఉన్న మనస్తాపాలన్నీ తొలగిపోవాలని నేను ప్రార్థించా. అజిత్, శరద్ పవార్ మళ్లీ కలవాలని నేను ప్రార్థించా. నా ప్రార్థనలు ఫలిస్తాయని ఆశిస్తున్నా' అని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన తర్వాత అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ప్రత్యర్థి శరద్ పవార్ వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శరద్ పవార్‌తో తన కుమారుడు మళ్లీ కలవాలని అజిత్ పవార్ తల్లి ఆశా–తాయ్ పవార్ బహిరంగంగా ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఎన్సీపీలో కీలక నేత ప్రఫుల్ పటేల్ కూడా దీనిపై స్పందించారు. 'శరద్ పవార్ మాకు దేవుడు లాంటివారు. పవార్ కుటుంబం ఏకమైతే నేను చాలా సంతోషిస్తా' అని మీడియాతో అన్నారు.

## కేసీఆర్ మార్గంలో రేవంత్ రెడ్డి నడవక తప్పదు : ఎమ్మెల్యే వివేకానంద



**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గంలోనే సీఎం రేవంత్ రెడ్డి నడవక తప్పదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సూచించారు. మేడ్చల్, శామీర్‌పేట్ వరకు మెట్రో మార్గం పొడిగిస్తూ రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనతో అది రుజువైందని పేర్కొన్నారు. మెట్రో విషయంలోనే కాదని, జలవనరులు, విద్యుత్ శాఖలోనూ కేసీఆర్ చూపిన మార్గంలో ముందుకు వెళ్లాల్సిందేనని వివేకానంద స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేపీ వివేకానంద మాట్లాడారు. మేడ్చల్, శామీర్‌పేట వరకు మెట్రో మార్గం పొడిగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం బీఆర్ఎస్ విజయమన్నారు. ఈ మార్గాల్లో పనులను మొదటి ప్రాధాన్యంగా పెట్టుకుని పూర్తి చేయాలన్నారు. ఇక మెట్రో పనులు ఎప్పటిలోపు పూర్తి చేస్తారో చెప్పాలని కేపీ డిమాండ్ చేశారు. రాయదుర్గం నుంచి శంషాబాద్‌కు ప్రారంభమైన మెట్రో పనులను రద్దు చేయడం సరికాదన్నారు. ఈ రూట్‌లో దాదాపు 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులు తిరుగుతారని పేర్కొన్నారు. రాయదుర్గం ఎయిర్‌పోర్టు మెట్రో పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ శాస్త్రీయంగా అధ్యయనం చేసి పనులు ప్రారంభించిన మెట్రో రూట్‌ను రద్దు చేయొద్దని ప్రతి సందర్భంలో ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేసి ఏడాది కావొస్తున్నా.. ఇప్పటి వరకు తట్టెడు మట్టి కూడా తీయలేదని కేపీ వివేకానంద విమర్శించారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట రిలే నిరాహార దీక్ష.. భారీగా మోహరించిన పోలీసులు



**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. మోతె మండలం రావిపహాడ్‌లో ఎన్ఎంకే బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై స్థానికులు కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేశాయి. బుధవారం రావిపహాడ్‌లోని ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఎదుట భారీగా పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళన కారులు హెచ్చరించారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్‌జామ్‌లో ఆసియాలోనే బెంగళూరు టాప్.. ఏడాదికి 132 గంటలు రోడ్డుపైనే..!

**బెంగళూరు:** మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇప్పుడు ట్రాఫిక్ జామ్ పరంగా ఆసియాలోనే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు మొదటిస్థానంలో నిలిచింది. టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ 2023 ప్రకారం.. ఆసియాలోనే అత్యంత రద్దీగా ఉండే టాప్ 10 నగరాల జాబితాలో బెంగళూరు తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ పీక్ అవర్స్‌లో కేవలం 10 కిలోమీటర్ల దూరానికే ఏకంగా 28 నిమిషాల 10 సెకన్ల సమయం పడుతుంది. అంటే ఈ టెక్‌హబ్‌లోని నివాసితులు ఏటా దాదాపు 132 గంటలపాటు ట్రాఫిక్ జామ్‌లోనే చిక్కుకుపోతారు.
అందుకు కారణంగా బెంగళూరులో రద్దీకి తోడు నగరం వేగంగా విస్తరిస్తుండటమే. దక్షిణ, ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల ప్రజలు ఎక్కువగా బెంగళూరుకే వెళ ుంటారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తూ అక్కడే నివసిస్తుంటారు. దీంతో పట్టణం కూడా బాగా విస్తరిస్తోంది. మరోవైపు ఈ సిలికాన్ సిటీలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు పాల కులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం రావడం లేదు. నగర రోడ్లలో ప్రయాణం నరకయాతంగా మారిపో యింది. ఇక పీక్స్ అవర్స్, హాలిడేస్‌లో ట్రాఫిక్‌ను తప్పించుకోవడం పెద్ద టాస్క్‌గా మారింది. ఇక ఈ జాబితాలో బెంగళూరు తర్వాత పూణె రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ 10 కిలోమీటర్ల దూరానికి 27 నిమిషాల 50 సెకన్ల సమయం పడుతోంది. ఆ తర్వాత ఫిలిప్పీన్స్‌లోని మనీలా (27 నిమిషాల 20 సెకన్లు) , తైవాన్‌లోని తైచుంగ్ (26 నిమిషాల 50 సెకన్లు), జపాన్‌లోని సప్పోరో (26 నిమిషాల 50 సెకన్లు), తైవాన్‌లోని (26 నిమిషాలు),
జపాన్‌లోని నగోయా (24 నిమిషాల 20 సెకన్లు), ఇండొనేషియాలోని జకార్తా (23 నిమిషాల 20 సెకన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. టామ్‌టామ్ ట్రాఫిక్ సూచిక 6 ఖండాల్లోని 55 దేశాల్లో ఉన్న 387 నగరాల మీద రీసెర్చ్ చేసి నివేదిక విడుదల చేసింది. నగరాల్లో సగటు ప్రయాణ సమయం, ఇంధన ఖర్చులతోపాటు మరికొన్ని అంశాలను ఆధారంగా చేసుకొని నివేదికను సిద్ధం చేసింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే యూకేలోని లండన్ అత్యంత నెమ్మదిగా వాహనాలు కదిలే నగరంగా నిలిచింది. ఇక్కడ సగటున 10 కిలోమీటర్ల దూరానికి 37 నిమిషాల 20 సెకన్ల సమయం పడుతుంది.



## ప్రకాశం జిల్లాలో మరోసారి భూప్రకంపనలు



**అమరావతి :** ప్రకాశం జిల్లాలో మరోసారి భూప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. గురువారం మధ్యాహ్నం జిల్లాలోని రేపాయి, ముండ్లమూరు మండలంలోని గ్రామాల్లో సెకన్ పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనకు గురైన స్థానికులు ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. గత నెల ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ముండ్లమూరు మండలంలో గత నెల 21,22వ తేదీల్లో వరుసగా ఉదయం 10.35 నుంచి 10.40 గంటల మధ్య కొన్ని క్షణాలపాటు రెండురోజులు భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు లోనయ్యారు. ముండ్లమూరు, శింగన్నపాలెం, వేంపాటు, పెద్దఉల్లగల్లు, పసుపుగల్లు గ్రామాల్లో భూమి కంపించిందని స్థానికులు ఆందోళనకు గురయ్యారు.
తాజాగా గురువారం కూడా ఇదే మండలంలోని పలు గ్రామాల్లో భూమి కంపించడం ఆందోళనకు గురి చేస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రత్నకుమార్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 02 :**కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర 2025 శుభాకాంక్షలు తెలియజేసిన వార్త తరంగాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ .

# హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ పినపాక నియోజకవర్గం చైర్మన్ గా నియమితులైన సైదాబాబు నాయుడు






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 02** :పినపాక నియోజకవర్గం హ్యూమన్ రైట్స్ ఫౌండర్ నేషనల్ ప్రెసిడెంట్ గండ రెడ్డి మల్లికార్జున రెడ్డి నియామక ఉత్తర్వులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టం ఎవరు చుట్టం కాదని చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు మణుగూరు మండలంలో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా మానవ హక్కులను ఉల్లంఘించిన చో తనను సంప్రదించాలని కోరారు మానహ హక్కులకై పోరాడుదాం మన హక్కుల్ని కాపాడుకుందాం చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే వెంటనే మాకు సంప్రదించగలరునియోజకవర్గ చైర్మన్ సైదాబాబు నాయుడు సెల్ నెంబర్ 8897099104

# లక్ష్మిదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మాజీ ప్రజ ప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులకు అందరికీ స్వాగతం సుస్వాగతం



**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తూము చౌదరి పూణెం శ్రీనివాస్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 02** :లక్ష్మీదేవిపల్లి మండలంలో ది:03-01-2025 నేడు మధ్యాహ్నం 11:30గం,,లకుఎస్ ఆర్ హెచ్ ఎస్ కాలేజీలో రైఫిల్ షూటింగ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం12గం,,లకు చాతకొండ పోలీస్ బెటాలియన్ లో బిటీ రోడ్డు నిర్మాణం, మరియుమధ్యానం 1:30 కి ఎదురుగడ్డ వెళ్ళేదారిలో రోడ్డు నిర్మాణం కార్యక్రమానికి మనతెలంగాణరాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రివర్యులు గౌ,,శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారు విచ్చేస్తు న్నారుకావున మీరు తప్పకుండా హాజరవ్వగరని ఆహ్వాని స్తున్నాము. తూము.చౌదరిలక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ

# ఎస్ ఎఫ్ ఐ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఎస్ఎఫ్ఐ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన యు టి ఎఫ్ మండల నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 02 :**పాల్వంచ మండలంలోని బొల్లేరుగూడెం ప్రభుత్వ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ పాల్వంచ మండలం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పాల్వంచ మండలం నాయకులు టి. వెంకన్న ఎం శ్రీనివాసరావు, ఏ.నరసింహారావు సి హెచ్ పాల్గొన్న ముఖ్యమైన అతిథులుగా హాజరై ఎస్ఎఫ్ఐ పాల్వంచ మండల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు అయిన యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ నిరంతర విద్యార్థుల హక్కుల పోరాటాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉండే విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అని కొనియాడారు.1970 లో ఏర్పడిన ఎస్ఎఫ్ఐ 55 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యలు కోసం పని చేస్తుందన్నారు. విద్యార్థుల హక్కుల పోరాటాలతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, నిరంతరం విద్యార్థుల చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు ఎస్ఎఫ్ఐ సంఘం నిర్వహించింది అన్నారు. అందులో భాగంగానే ఎస్ఎఫ్ఐ నూతన సంవత్సర పాల్వంచ మండల కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్, ఎస్ఎఫ్ఐ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.
విప్లవాభివందనలతోఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులురామ్ చరణ్9573375531

# పంటలను పరిశీలించిన వ్యవసాయధికారి



**హుజూరాబాద్, జనవరి 2:**హుజూరాబాద్ మండలం, పోతిరెడ్డి పేట గ్రామంలో గురువారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి సాగు చేసే పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేస్తూ వరిలో సమగ్ర ఎరువుల వాడకంలో కాంప్లెక్స్ ఎరువులైన 20:20:0:13 వంటి ఎరువులను వాడకూడదని దీనిలో గల గంధకం వలన పంటలపై సల్ఫైడ్ ప్రభావంతో పంట దెబ్బతింటుందని, రైతులు 30 రోజులలోపు పొటాష్ ని తప్పకుండా వెయ్యాలని సూచించారు. ఒకే వరి పంట పండించ పొలాల్లో రైతులు జింక్ సల్ఫేట్ ని ఎకరాకి 20 కిలోలు తప్పక వేయాలన్నారు. అలాగే రైతులు నాటు వేసే ముందు నారు యొక్క ఆకు కొనలను కత్తిరించి నాటలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూంరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# బర్ధన్ చిత్రపఠం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

**దేశ సమైక్యత, సామాజిక న్యాయంకోసం తుదిశ్వాస వరకు పోరాడిన ఏబి.బర్ధన్**

**శ్రమజీవులు విముక్తికోసం నిరంతరం శ్రమించిన మహానేత**

**కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో కృషి చేసిన దిశాలీ బర్ధన్**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**

**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా బర్ధన్ 9వ వర్ధంతి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 02 :**కొత్తగూడెం దేశ సమైక్యత, సామాజిక న్యాయంకోసం తన తుదిశ్వాస వరకు పోరాడిన మరపురాని మహానేత ఏబి.బర్ధన్ అని, అయన ఆశయాలకు నేటితరం నాయకులు, కార్యకర్తలు పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ, ఏఐటియుసి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి. బర్ధన్ 9వ వర్ధంతిని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 ఏళ్ళ వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా చేరి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించాడన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న అటవీ హక్కుల చట్టం, భవన నిర్మాణ కార్మిక చట్టం, సమాచార హక్కు చట్టం ఏబి. బర్ధన్ కృషి ఫలితమేనన్నారు. శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించాడని, నాగ్పూర్లో బలమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమం నిర్మించాడని, నగర పార్టీ, విదర్భప్రాంత పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషిస్తూ రహస్య జీవితం గడిపాడన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం తనవంతు కృషి చేశాడన్నారు. కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా ఢీల్లీ కేంద్రంగా పనిచేశారని, అసమయంలో విద్యుత్ రంగంలో జాతీయ స్థాయిలో బలమైన ఏఐటియుసి యూనియన్ ను నిర్మించడంతోపాటు విద్యుత్ రంగ ట్రేడ్ యూనియన్లంటిని కలిపి జాతీయ స్థాయి కమిటీ ఏర్పాటు చేశాడన్నారు. రక్షణరంగంలో ఉన్న ట్రేడ్ యూనియన్లను ఐక్యం చేయడంలో ఆయన కృషి చేసి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో ముందుకు నడిపాడన్నారు. 16 సంవత్సరాలపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా విశేషసేవలందించి కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యతకు చిత్తశుద్ధితో కృషి చేశారని, వామపక్ష నాయకులతో సుహృద్భావ సంబంధాలు, సైద్ధాంతిక, రాజకీయ చర్చలు సాగించారన్నారు. రిజర్వేషన్లు, కార్మిక సమస్యలపై అనేక రచనలు చేశారన్నారు. కమ్యూనిస్టు పార్టీ విస్తరణకోసం, శ్రమజీవుల విముక్తికోసం నిరంతరం శ్రమించిన బర్ధన్ అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఆహ్వానం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 02** :కొత్తగూడెం నేడు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉదయం 9 గంటలకు సుజాతనగర్ మండల్ సుజాతనగర్ గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం, పాల్వంచ మండలం ప్రభాత్ నగర్, యానం బైలు నుండి జిన్నగట్ట వరకు హెచ్ ఎల్ బి పనుల శంకుస్థాపన ఉదయం 10:00 గంటలకు, పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామంలో ఎస్టీ ఆవాసాల అనుసంధాన బిటి రోడ్లు శంకుస్థాపన ఉదయం 10.40 గంటలకు, లక్ష్మీదేవి పల్లి మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ రామచంద్ర సైన్స్ ఆర్ట్స్ కళాశాలలో రైఫిల్ షూటింగ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవం 11:00 గంటలకు,లక్ష్మీదేవి పల్లి మండలం చాటకొండ గ్రామం ఆరవ బెటాలియన్ ప్రవేశ ద్వారం నుండి పెరేడ్ గ్రౌండ్స్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన మధ్యాహ్నం 12. 00 గంటలకు, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ టెంపుల్ దగ్గర కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం మధ్యాహ్నం 1:00 గంటలకు మరియు రైల్వే స్టేషన్ నుంచి ఎదురుగడ్డ వరకు రోడ్ విస్తరణ ప్రారంభోత్సవం. ఇందిరా మహిళా శక్తి కింద స్వయం సహాయక సంఘాలు నిర్వహిస్తున్న ఫుట్ కోర్టు సందర్శన 1.50 గంటలకు లో పాల్గొనన్నాను ఇట్టి కార్యమానికి ప్రింట్ మరియు ఎల్ట్రానిక్ ఆహ్వానిస్తున్నాం.

# జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసిన రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 02 :**నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
గురువారం రాత్రి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కొత్వాల తోపాటు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డి ఆర్ జి యుగంధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆర్ రాజేంద్రప్రసాద్, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ సావిత్రి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు వి. వాసు, కె రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి




**చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు**

**బాల కార్మికులు కనిపిస్తే 1098,డయల్ 100కు సమాచారం అందించండి**

**జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 02 :**కొత్తగూడెం జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-ఎక్స్ ఐ లో భాగంగా పోలీస్ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి,జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎ స్పీ తెలిపారు.ఆపరేషన్ -స్మైల్ ఎక్స్ ఐ కి సంబంధించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్-ఎక్స్ ఐ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ ఎక్స్ ఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపు లలో,హెూటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హెూమ్ కు పంపించడం జరుగుతుందన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు.బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవు తుందని,ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి భద్రాచలం విక్రాంత్ కుమార్ సింగ్ ఐ పి ఎస్ ఆపరేషన్ స్మైల్ పోలీస్ నోడల్ ఆఫీసర్ డిఎస్పి అబ్దుల్ రెహమాన్, డి ఎస్ పి .డి సి ఆర్ బి మల్లయ్య స్వామి గౌడ్ , డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్,
డి డబ్ల్యూ ఓ స్వర్ణలత లెనినా, సిడబ్ల్యూసి సభ్యులు అంబేద్కర్,సాదిక్ పాషా,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షర్ఫుద్దీన్,నాగరాజు,యేసుపాదం, శాస్త్రి, డీసీపీవో హరి కుమారి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్, ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సైలు రమాదేవి, రాకేష్,తి రుపతి, నాగబిక్షం,రామకృష్ణ,సూర్యం,డివిజన్ వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది,ఆపరేషన్ స్మైల్-ఎక్స్ ఐ టీములు పాల్గొన్నారు.

# చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ దండే విఠల్




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 02,** కాగజ్ నగర్ స్టేషన్ రోడ్ అన్నపూర్ణ హొటల్ ఓనర్ జగదీష్ గౌడ్ రెండు రోజుల క్రితం హటాత్తుగా మరణించడంతో గురువారం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ వారి ఇంటికి వెళ్ళి జగదీష్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జగదీష్ గౌడ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే వారని, అందరితో కలుపు గోలుగా ఉండేవారని వారితో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట మాజీ జడ్పీ ఛైర్మన్ సిడం గణపతి,టిపిసిసి మెంబర్ ఆర్షద్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ షబ్బీర్ అలీ, సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మార్తిడి గ్రామపంచాయతీ లోని ప్రజలకు మిషన్ భగీరది నీళ్ల కష్టాలు తీరేదెప్పుడు



**బెజ్జూరు :జనవరి 02,** :కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం లోని మార్తిడి జీపీ లో మిషన్ భగీరది నీళ్లు రావడం లేదని గత కొన్ని సంవత్సరాలనుండి సర్పంచ్ కి,అధికా రులకు. మిషన్ భగీరది సూపర్ వైజర్ లకు. ఆర్ డబ్లు ఎస్ అధికారులకు, సిబ్బందికి మండ లాధికారులకు, ఎవ్వరికి చెప్పిన పట్టించుకోవడం లేదని జెండా గూడా కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బుక్కెడు నీళ్ల కోసం నానా తంటాలు పడవలసి వస్తుందని, గొంతు ఎండి పోయి,చనిపోయిన పట్టించుకొనే నాధుడు లేదని స్థానిక నాయకులు చూసి చూడనట్లు వ్యవ హరిస్తున్నారని అగ్రహించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మిషన్ భగీరది నీళ్లు సరఫరా చేసి కాలని వాసులను ఆదు కోవాలని వేడుకొనుచున్నారు

# ఆసిఫాబాద్ మెడికల్ కళాశాలలో ధర్నా




**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 02, :**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మెడికల్ కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, అలాగే ప్రొఫెసర్లను నియమించాలని కళాశాల విద్యార్థులు గురువారం కళాశాల ఎదుట ధర్నా చేశారు. అనంతరం కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రొఫెసర్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. ధర్నా చేస్తున్న విద్యార్థులకు అండగా బీసీ సంఘం నాయకుడు ప్రణయ్ మద్దతు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే 194వ జయంతిని జయప్రదం చేయండి



## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**హైదరాబాద్ : జనవరి 02, :** ఈనెల మూడవ తేదీన సావిత్రిబాయి పూలే 194వ జయంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు బీసీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు ఆయన హైదరాబా దులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో...భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జీవితం అత్యంత ఆదర్శవంతమైనదని, మహిళలను కనీసం బయటకు కూడా వెళ్లకుండా మనువాదులు కట్టడి చేసే ఆ రోజుల్లో తను చదువు నేర్చుకొని,బాలికలకు విద్య ఎంతో అవసరమని భావించి అనేక అవమానాలు భరించి, 1885సంవత్సరంలోనే పూనాలో మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన ఘనత సావిత్రిబాయి పూలేది అని ఆయన పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో చదువు ఎంతో ముఖ్యమైనది అని ఆమె భావించడం వల్లనే ఇవాళ అనేకమంది విద్యలో రాణిస్తున్నారని,అందువల్ల సావిత్రిబాయి పూలే ను స్మరించుకుంటూ ఆమె చేసిన అసమాన త్యాగాలను నేటితరం వారికి వివరించాలని,అందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా ఉపాధ్యాయురా ళ్లకు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

# నల్లబెల్లి ఎస్ఐ,ఎమ్మార్వో కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కలం ప్రెస్ క్లబ్




**నర్సంపేట: జనవరి 2,** నల్లబెల్లి మండలంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న కలం ప్రెస్ క్లబ్ గురువారం ముఖ్య సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా నల్లబెల్లికి కొత్తగా వచ్చిన ఎస్ఐ గోవర్ధన్, తాహసిల్దారు ముప్పు కృష్ణకు శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమ్ము బాలరాజు, గౌరవ అధ్యక్షులు అశోక్ రావు, ప్రధాన కార్యదర్శి రోట్టే సురేష్ సలహాదారుడు మేడిపేల్లి సుధాకర్, సహాయ కార్యదర్శి అడ్డా సతీష్, విజయకుమార్, చారి ,రమేష్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రో కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనపర్చిన ఖమ్మం న్యూ విక్టరి టాలెంట్ స్కూల్ విద్యార్థి మల్సూర్



**ఖమ్మం : జనవరి 02,**
నేపాల్లో జరిగిన అంతర్జాతీయ ప్రోకబడ్డీ పోటీల్లో డోర్నకల్ మండలం చాప్లా తండాకు చెందిన క్రీడాకారుడు ప్రతిభ కనబర్చాడు. తండాకు చెందిన ధారావత్ మల్సూర్ నేపాల్లోని పోక్రాలో గత నెల 1వ తేదీన ఇంటర్నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ చాంపి యన్షిప్ టోర్నమెంట్ కబడ్డీ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. ఫైనల్లో నేపాల్ ఇండియా జట్టుపై విజయం సాధించడంతో ఇండియా సిల్వర్ పతకం పొందింది. ఫైనల్లో మల్సూర్ జట్టు 15 పాయిం ట్లు సాధించడంతో బెస్ట్ ఆల్రౌండర్ పతకం అందుకున్నాడు. ఈ సందర్భంగా మల్సూర్ను న్యూ విక్టరి టాలెంట్ స్కూల్ పాఠశాల కరెస్పాండెంట్ బోళ్ళ మోహన్ రెడ్డి డైరెక్టర్ బోళ్ళ రమేష్ రెడ్డి అభినందించారు.

# భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డులను ప్రకటించిన కేంద్రం




**న్యూఢిల్లీ : జనవరి 02,** :భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్చంద్ ఖేల్రత్న అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ చెస్ ఛాంపియన్షిప్ విజేత గుకేష్కు, షూటింగ్లో ఒలింపిక్స్ పతక విజేత మనుబాకర్కు, హాకీ క్రీడాకారుడు హర్మన్ప్రీత్సింగ్కు, పారా ఒలింపిక్స్ స్వర్ణ పతకం విజేత
ప్రవీణ్ కుమార్కు ఖేల్రత్న అవార్డులు వరించింది. 17 మంది పారా అథ్లెట్లు సహా 32 మందికి అర్జున అవార్డులు, ఐదుగురికి ద్రో ణా చార్య అవార్డులు దక్కాయి. ఈ నెల 17న ఖేల్రత్న అవార్డులను రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా ఈ నలుగురు కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్సీ కోటిరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు : జనవరి02 :**
ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో గుర్రంపోడు మండల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కోటి రెడ్డి. మాట్లాడుతూ గుర్రంపోడు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గుర్రంపోడు మండలంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని అదేవిధంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ యువ నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి,నా రోజు వెంకటాచారి, అందుగుల స్వరణ్, పరిపూర్ణ చారి, అజయ్ కుమార్ దితరులు పాల్గొనడం జరిగింది.

# అందరు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్

**చెన్నారావుపేట:2 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,లింగగిరి గ్రామంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం గురువారం రోజు నిర్వహించారు. చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకిషన్ మాట్లాడుతు:ప్రజలు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలని,ఇప్పుడున్న సమాజంలో సైబర్ నేరాలు మిత్తిమీరిపోయాయి సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎక్కువ శాతం యువత ఆర్థికంగా




నష్టపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారని, ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల వలలో పడి నష్ఠపోవద్ధని మరియు ఆర్..బి.ఐ. మరియు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను అందరు తప్పకుండ సధ్వినియోగం చేసుకోగలరని ఆయన అన్నారు. ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కం చారి మాట్లాడుతు:అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, ఇ-వాల్లేట్స్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఎస్.బి.ఐ. బ్యాంక్ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతు:సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని, బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, కిరణ్ కుమార్, ఎం.పి.ఎస్. ప్రధానొపాధ్యాయులు కట్టస్వామి, సునంద, దేవేంద్ర, భవాని, పార్వతి, వీరన్న, వేణు, నవీన్, ఎస్..బి. ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, సాంబరాజు, రాజేందర్, ప్రజలు పాల్గొన్నారు.

# నెహ్రూ కప్ లో భద్రాద్రి స్పోర్ట్స్, డార్క్ లెవెన్ జట్ల విజయం



**భద్రాచలం: జనవరి 02, :**
భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతి దేవి స్మారక ప్రైజ్ మనీ నెహ్రు కప్ టోర్నమెంట్ లో భాగంగా గురువారం నాడు జరిగిన పోటీలలో భద్రాద్రి స్పోర్ట్స్. భద్రాచలం. డార్క్ లేవన్ కొత్తగూడెం జట్లు విజయం సాధించాయి. ఉదయం జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన గని లెవెన్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 93 పరుగులు చేసి అంతా అవుట్ అయ్యారు. 94 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాద్రి స్పోర్ట్స్ జట్టు 13 ఓవర్లలో 95 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ జట్టులోని రాకేష్ 33 పరుగులు, సురేష్ 14 పరుగులు సాధించారు. భద్రాద్రి స్పోర్ట్స్ జట్టులోని సాయి వరుణ్ మూడు ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీయడంతో అతనిని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేశారు. ఈ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ని ప్రముఖ వ్యాపారవేత్త కే ఎన్ ఆర్ మార్ట్ అధినేత నాగరాజు అందించారు. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో కొత్తపేట జట్టుపై డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన డార్క్ లెవెన్ జట్టు 19 ఓవర్లలో 132 పరుగులు చేశారు. ఈ జట్టులోని గోపి 33 బంతుల్లో 48 పరుగులు, పవన్ 29 పరుగులు సాధించారు. 133 పరుగుల విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన కొత్తపేట జట్టు ఇప్పుడంటే కుదరలేదు 16 ఓవర్లలో 95 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యారు.
ఈ మ్యాచ్లో మూడు వికెట్లు తీసిన శ్రీనివాస్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.కె అజీమ్ అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ ఫౌండర్ తోటమల్ల వెంకట బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్.కె సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్లపై రైతులు ఒడ్లు ఆరబోయటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి

## ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల : జనవరి 2 :** ఓదెల మండల ప్రజలకు మరియు రైతులకు పొత్కపల్లి పోలీస్ వారి విజ్ఞప్తి రోడ్లపై వడ్లను ఆరబెట్టడం లేదా నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోవడం మరియు తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశం కలదు. కావున గుండ్లపల్లి నుంచి, గుంపుల, గూడెం, వరకు మరియు ఓదెల,నుంచి కొలనూరు, వరకు గల డబల్ రోడ్డు మరియు ఇతర రహదారులపై రైతులు వడ్ల కుప్పలను పోయరాదు. మరియు వడ్లను నేర్పకూడదు వడ్ల కుప్పలపై పర్దాలు పరిచి రాళ్లు పెట్టకూడదు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదు. ఇలా వడ్లకుప్పలను రోడ్డుపై నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి,ఇలా వడ్ల కుప్పల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతే అలాంటి వడ్ల కుప్పల యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును అని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపినారు.

# టి పి టి ఎఫ్, 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**గార్ల: జనవరి 2**
:తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) గార్ల మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి మంకిడి వీరభద్ర రావు చేతుల మీదుగా టి పి టి ఎఫ్ 2025 క్యాలెండర్ ను స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల గార్ల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ గార్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాపావత్ యాదగిరి నాయక్, గుగులోత్ బాలాజీ నాయక్ లు మాట్లాడుతూ,పెండింగ్ లో ఉన్న అన్ని కరువు భత్యాలను రాబోయే కేబినెట్ మీటింగ్ లో ఆమోదించి విడుదల చేయాలని, 317 జీ. వో వలన నష్టపోయిన స్థానికులు, మెడికల్ గ్రౌండ్స్,స్పౌజ్ కేటగిరి ఉద్యోగులకు వెంటనే బదిలీలను కల్పించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని, గత నెల రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చి వారి సమ్మెను విరమింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ బాలాజీ నాయక్, జిల్లా కౌన్సిలర్ కొండ హనుమంతు, మండల కార్యదర్శి గుగులోత్ సంతు, తోట రమేష్, అకాడమిక్ కమిటీ కన్వీనర్ అజ్మీర సామ, జీవోల కమిటీ కన్వీనర్ ఆర్.ప్రవీణ్ కుమార్, పూర్వ అధ్యక్షులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎస్.కె మీరా, కన్నయ్య, కె.అనిల్, మీడియా ప్రతినిధి వజ్రం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు



**గార్ల :జనవరి 2,** :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో తె లంగాణ రాష్ట్రంలో ప్రకటించిన ఏడు రోజుల సంతాప దినాలలో భాగంగా చివరి రోజున స్థానిక గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్,మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, శంషాద్ బేగం లు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో వారు చేపట్టిన ఆర్థిక సంస్కర ణలు ప్రధానిగా వారు చేసిన సేవలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు భారతదేశం ఎన్నటికీ మరువదని భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ మన్మోహన్ సింగ్ అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ హతిరం నాయక్, దీకొండ రాము, జర్పుల పృథ్వీరాజ్ నాయక్, బాదవత్ రవి, కోలా కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ యాకుబ్ పాషా, బాబులల్ నాయక్, రామ్ కుమార్ నాయక్, సర్వేశ్ నాయక్, మాణిక్యం నాయక్, లింగాల జెన్నయ్య,భీముడు నాయక్, విట్టల్ నాయక్, నివాళులర్పించారు.

## నాగదేవత ఆలయంలో చోరికి పాల్పడ్డ దొంగల పట్టివేత నూతన సంవత్సర వేడుకల విందు కోసం చోరీ దొంగలిద్దరూ పట్టుకున్న పోలీసులు



**తేదీ, జనవరి 02, 2025 నిర్మల్ జిల్లా :** భైంసా మండలం చుచుంద్ వాసులు చోరీ చేసిన గుడి గంటల స్వాధీనం విలేఖరుల సమావేశంలో వివ రాలు వెల్లడించిన ఎస్పీ జానకీ షర్మిలా భైంసా పట్టణ శివారులోని నాగదేవత ఆలయంలో చోరి ఘటన కేసు 48 గంటల వ్యవధిలో పోలీసులు చేధించారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, పట్టణ సీఐ గోపినాథ్ లు సంబంధిత చోరి ఘటన చేధించేందుకు గాను ప్రతిష్ఠాత్మకంగా వ్యవహారించి సత్ఫలితాలు సాధించారు. గురువారం ఉదయం భైంసాలోని ఎస్పీ క్యాంప్ ఆఫీస్ లో జిల్లా ఎస్పీ డా. జానకీ షర్మిలా చోరి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. భైంసా మండలం చుచుంద్ గ్రామానికి చెందిన విశాల్, సంఘ రతన్ అనే ఇద్దరు స్నేహితులు. నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గాను డబ్బులు లేకపోవడంతో చోరి చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగానే నాగదేవత ఆలయానికి వెళ్లి మందిర తాళం పగులగొట్టి లోనికి వెళ్లి దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీ కానుకలతో పాటు గుడిలోని గంటలను సైతం వీరు చోరి చేశారు. సంబంధిత ఘటనపై కేసు నమోదు చేసిన భైంసా పట్టణ పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా వ్యవహారించి దొంగలను పట్టుకున్నారు. దొంగతనానికి పాల్పడుతున్న సమయంలో దొంగలిద్దరూ ధరించిన దుస్తులకు ఆలయంలోని పసుపు, కుంకుమ అంటుకుంది. అంతే కాకుండా చోరి జరిగిన సమయంలో ఉదయం 4 గంటల నుండి 6 గంటల సమయంలో పట్టణ ప్రవేశ మార్గంలోని సీసీ కెమెరాలన్నింటిని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంలో చోరికి పాల్పడ్డిన ఇద్దరిలో ఒకరికి పసుపు, కుంకుమ అంటినట్లుగా గుర్తించి అనుమానితుడి భావించి విచారణ చేపట్టారు. ఆ తర్వాత సంబంధిత వ్యక్తులు ఇద్దరు చోరికి పాల్పడ్డట్లుగా నిర్ధారించి గురువారం ఉదయం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. 48 గంటల వ్యవధిలో కేసును చేధించిన భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ గోపినాథ్ తో పాటు పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ జానకీ షర్మిలా అభినందించారు.

## స్టేట్లో అత్యుత్తమ ర్యాంకు సాధించిన మాలో సిద్ధి వినాయక్ తోటి విద్యార్థులకు స్ఫూర్తి

### ఐటీడీఏ పిఓ బి. రాహుల్



**భద్రాచలం :** గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో చదివి నీట్ ఎంట్రెన్స్ పరీక్షలో స్టేట్ లో అత్యుత్తమ ర్యాంక్ సాధించి బిటెక్ మెకానిక్ లో సీటు సంపాదించిన మాలోత్ సిద్ధి వినాయక్ తోటి విద్యార్థులకు స్ఫూర్తినింపడానికి మార్గదర్శకుడిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. గురువారం నాడు తన చాంబర్లో సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన మాలోతు సిద్ధి వినాయక్, నీట్ పరీక్ష రాసి అత్యుత్తమ ర్యాంకు సాధించి,ఎస్టి కోటలో బీటెక్ మెకానిక్ గుజరాత్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మెకానిక్ లో సీటు సంపాదించాడని ఆయన అన్నారు. ఒకటో తరగతి నుండి 10వ తరగతి వరకు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, ఇంటర్మీడియట్ చైతన్య జూనియర్ కాలేజీ ఖమ్మం నందు చదువుకొని నీట్ పరీక్ష రాశాడని ఆయన అన్నారు. మాలోత్ సిద్ధి వినాయక్ తల్లిదండ్రులు నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన పిల్లల చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని
ఆయన తెలుపుతూ, రెండవ సంవత్సరం బీటెక్ మెకానిక్ కోర్స్ చదవడానికి ప్రోత్సాహకంగా ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి 50 వేల రూపాయలు చెక్కును అతని తండ్రికి అందించడం జరిగిందని అన్నారు. చెక్కు అందించిన అనంతరం తల్లిదండ్రులకు అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా మీ యొక్క ప్రతిభను వారికి తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని విద్యార్థికి తెలియజేయాలని ఆయన తండ్రికి సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, బాలుడు తండ్రి కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో జిల్లాను ముందంజలో నిలుపుదాం. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్









**తేదీ, జనవరి 02, 2025-:**నూతన సంవత్సరంలో నిర్మల్ జిల్లా పట్టణ ంలో మరింత ప్రగతి సాధించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేం దుకు అందరూ సమన్వయంతో పనిచే యా లని కోరారు.గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా అధికారులు, పలు కార్యాలయాల సిబ్బంది కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలిసి పూలమొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. అధికారులు, కార్యాలయాల సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధి కారులు నూతన సంవత్సరం లో కొత్త ఉత్సాహంతో ముందుకెళ్లాలని తెలిపారు. అధికారులు, సిబ్బందికి కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని, అనుకున్న కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాను మరి సుసంపన్నం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.కలెక్టర్ ను కలిసేందుకు వచ్చిన వారందరు నోట్ బుక్కులు తీసుకురాగా, కలెక్టర్ వాటిని వసతి గృహాల విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు తోడ్పాటును అందించిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

## బంగారం ధర పైపైకే.. రెండో రోజూ దూకుడే



**ఢిల్లీ:**జ్యువెల్లర్లు, రిటైల్ వ్యాపారుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో దేశీయ రాజధాని ఢిల్లీలో గురువారం తులం బం గారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ. 330 వృద్ధి చెంది రూ.79,720లకు చేరు కుంది. బుధవారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.79,390 వద్ద స్థిర పడింది. గురువారం కిలో వెండి ధర రూ.130 పెరిగి రూ.90,630లకు చేరుకున్నది. బుధవారం కిలో వెండి ధర రూ.90,500 పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.330 పెరిగి రూ.79,170 వద్ద నిలిచింది. బుధవారం ఇది రూ.78,840 వద్ద నిలిచింది.మరోవైపు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం ఫిబ్రవరి డెలివరీ ధర రూ.205 పెరిగి రూ.77,098లకు చేరుకుంది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.859 వృద్ధితో రూ.88,437 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్'లో ఔన్స్ బంగారం ధర 8.50 డాలర్ల వృద్ధితో 2,649.50 డాలర్లకు పెరిగింది. సిల్వర్ కామెక్స్'లో ఔన్స్ వెండి ధర 1.62 శాతం వృద్ధితో 29.72 డాలర్ల వద్ద స్థిర పడింది.ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ మీద రూపాయి మారకం విలువ బలహీన పడటం వల్లే దేశీయ మార్కెట్లో బంగారం ధరలు పెరుగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం, మిడిల్ ఈస్ట్లో ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే బంగారం ధర మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. వచ్చే ఐదారు నెలల్లో ఔన్స్ బంగారం 3000 డాలర్లు.. దేశీయంగా తులం బంగారం రూ.85 వేలు, ఔన్స్ వెండి 38 డాలర్లు.. కిలో వెండి రూ.1.15 లక్షలు పలుకుతుందని ఆగుమెంట్ రీసెర్చ్ హెడ్ రెనీషా చైనానీ చెప్పారు.

## వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్‌పై ధర తగ్గింపు.. ఇవీ డిటెయిల్స్..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ గతేడాది ఏప్రిల్లో భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 6 జెన్ 1 ఎస్వోసీ ప్రాసెసర్‌తో వచ్చిందీ ఫోన్. 44వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఎహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 6.72 అంగుళాల ఫుల్ హెచ్డీ డిస్ ప్లే ఉంటాయి. దీని లాంచింగ్ ధరపై రూ.1000 తగ్గిస్తున్నట్లు గురువారం వివో తెలిపింది. దీని ప్రకారం వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.12,499, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ




వేరియంట్ రూ.13,999, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,499లకు లభిస్తాయి. క్రిమ్సాన్ బ్లిస్, సెలెస్టియల్ గ్రీన్, సఫైర్ బ్లూ రంగుల్లో అందుబాటులో ఉన్నాయి.వివో ఇండియా ఈ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్, రిటైల్ స్టోర్లలో వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ కొనుగోలు చేయొచ్చు. సెలెక్టెడ్ క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డుపై ఫ్లిప్ కార్ట్ ద్వారా కొనుగోలు చేస్తే రూ.1500 డిస్కౌంట్ లభిస్తుంది. రూ.4,167 నుంచి నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ప్రారంభం అవుతుంది.వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తోపాటు 6.72 అంగుళాల ఫుల్ హెచ్డీ (1080ఐ2408 పిక్సెల్స్) ఎల్సీడీ డిస్‌ప్లే కలిగి ఉంటుంది. 4ఎన్ఎం బేస్డ్ స్నాప్ డ్రాగన్ 6 జెన్ 1 ప్రాసెసర్ తో పని చేస్తుంది. వర్చువల్ గా 8 జీబీ వరకూ ర్యామ్, మైక్రో ఎస్డీ కార్డ్ సాయంతో ఒక టిగా బైట్ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు.వివో టీ3ఎక్స్ 5జీ ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 1.8 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 44వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఎహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ తో వచ్చింది.

## సిద్దిపేట జిల్లా హెూంగార్డ్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి కూతురు రశ్మిత రెడ్డి ఆర్చరీ లో స్టేట్ లెవెల్ లో సిల్వర్ మెడల్ సాధించింది






**సిద్దిపేట:** సీఎం స్పోర్ట్స్ కప్ లో భాగంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది, రాష్ట్రస్థాయిలో జరిగిన ఆర్చరీలో స్టేట్ లెవల్ లో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. సిల్వర్ మెడల్ సాధించినందుకు పోలీస్ అధికారులు మరియు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కోచ్ రవిశంకర్ అభినందించారు. చదువుతోపాటు వారు మక్కువ ఉన్న రంగంలో కూడా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు.

## సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 31 మందికి 69,000/- వేల రూపాయల జరిమానా




**సిద్ధిపేట:** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 31 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 31 మందికి ? 69,000/- వేల రూపాయల జరిమాన విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

### విద్యావర్ధిని హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, సిద్దిపేట షీటీమ్ బృందం

**చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు**
**గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు**
**సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి**






**సిద్ధిపేట:** వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, మాట్లాడుతూలి కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.
సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఓకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. చిన్నచిన్న తగాదాలు చిన్న చిన్న విషయాలతో ఆత్మహత్య చేసుకుంటున్నారు కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయని మీ తల్లిదండ్రులకు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధన గురించి అవగాహన కల్పించాలని సూచించారు. మీ తల్లిదండ్రులు మోటార్ సైకిల్ పై వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వారికి తెలియపరచాలని తెలిపారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మోహన్, మరియు ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు గురించి కాలనీ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్

**నేరాల నివారణకు సీసీ కెమెరాలు ముఖ్యంలి**
**సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి**



**సిద్దిపేట :** టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని బృందావన కాలనీ పెద్దలకు ప్రజలకు సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొం గతనాలు కానీ ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కాలనీ ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ రక్షణగా నిలుస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీ పెద్దలు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు ముందుకు రావాలని సూచించారు. సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి వెళ్లిన కాలనీలో అనుమానస్పదంగా సంచరించిన వెంటనే గుర్తుపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు సీసీ కెమెరాలు 24 ప్రజలకు కాలనీవాసులకు ఎల్లవేళలా రక్షణగా నిలుస్తాయని తెలిపారు.
దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని తెలిపారు.పోలీస్ గస్తీ కూడా ఉంటుంది కానీ కాలనీలో అన్ని గల్లీలు కవర్ చేయడం కుదరకపోవచ్చు కాబట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యేగాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సంఘం సభ్యులు



**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీని గురువారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆయన నివాసంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలెండర్, డైరీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలతో తుల తూగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు బుల్లెట్ రవి, సీనియర్ పాత్రికేయులు దాసరి రాహుల్ ప్రదీప్, తెల్ల హరికుమార్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన, మక్తల్, సిఐ, ఎస్సై



**నారాయణపేట జిల్లా :**నూతన సంవత్సరం సందర్భంగా నేడు మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మక్తల్ ఎస్సై మరియు సిఐ, హృదయపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# ఎంపీ అరుణమ్మకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ జనవరి012:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ కి మహబూబ్ నగర్ స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఎంపీ అరుణమ్మ షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఎంపీ అరుణమ్మ మాట్లాడుతూ రేపటిలోగా 50 శాతం పోలింగ్ బూత్ కమిటీ లు పూర్తి చేసి జిల్లా పార్టీ కి అందించి మండల కమిటీ లు వేడుకోవాలని అన్నారు.అరుణమ్మ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, మోహన్ సింగ్, పసుల నర్సింహా యాదవ్, శివారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, చేగు సుధాకర్, మల్ రెడ్డి మ హేందర్ రెడ్డి, అత్తాపురం మహేందర్ రెడ్డి, కృష్ణ, గడ్డమీది రాజు, ఇంద్ర సేన రెడ్డి, బాల్ రెడ్డి, పాండు రంగా రెడ్డి, వన్నం శ్రీనివాస్,చౌడం శ్రీనివాస్, కల్వకొలు తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల సస్పెండ్



**మద్దూరు, (జనవరి 02) :**కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తూరు రామకృష్ణ రెడ్డి, గొల్లగడ్డ కృష్ణయ్య, (గొర్లోని బావి మాజి సర్పంచ్ ), కొత్తపల్లి మధు సూదన్ రెడ్డి లను పార్టీ నుండి సస్పెండ్ చేస్తు న్నట్టు కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మహేందర్ రెడ్డి గురువారం మ ద్దూ రు లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలకు వ్యతిరేకంగా ఇతర పార్టీనాయకులతో సం బం ధా లు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీకి నష్టంకలిగించే ఎంతటివారినైనా సస్పెండ్ చేస్తామని హె చ్చరి ం చా రు . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డిసమావేశం లో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల :-**వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా గమ్యస్థానా లకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల సంబంధిత వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ కూడళ్ళ వద్ద సిగ్నల్స్ ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా రవాణా శాఖ నుండి సేవలను మరింత వేగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు రైతులకు విశిష్ట సేవలు అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల :-**సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచి, ఆర్థికంగా పరిపుష్టం కావాలని, రైతులకు విశిష్టమైన సేవలు అందిం చాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రాథమిక వ్యవసాయ సహాయక సంఘాల పునర్విభజన అంశంపై జిల్లా సహకార అధికారి బి సంజీవరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు శంకర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఏజీఎం రామకృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి సహకార సంఘాల ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు, బ్యాంక్ మేనేజర్లు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ, జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు సమర్పించే సమయంలో సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టిత, వ్యాపార లావాదేవీలు, సంఘ సిబ్బంది వివరాలు, భౌగోళిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని, రైతులకు ఉపయోగపడే విధంగా పునర్విభజన జరగాలని తెలిపారు. గ్రామీణ రైతుల అవసరాల ప్రాతిపదికన నూతనంగా ఏర్పాడిన రెవెన్యూ మండలాల ప్రాతిపదికన రైతు సహకార సంఘాల పునర్విభజన చేయాలన్నారు. సహకార సంఘాల పునర్విభజన రైతులకు ప్రయోజనకరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వేయి గొంతులకు సంపూర్ణ మద్దతు

## ఓయూ జేఏసీ నేత ప్రజాకవి దరువు అంజన్న



**మందమర్రి:-**ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 3న తలపెట్టిన లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఓయూ జేఏసీ నేత ప్రజాకవి దరువు అంజన్న తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 33 జిల్లాలోని బీసీ కవులు కళాకారులు న్యాయపోరాటమైన ఎస్సీ వర్గీకరణకు ఊరూరా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అన్నారు. మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా సుధీర్ఘ పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం న్యాయమైనదేనని సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమైన తీర్పునిచ్చిందని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నాయన్నారు. కొందరు మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా వారి ప్రయత్నాలు మానుకొని మందకృష్ణ మాదిగకు బేషరతుగా మద్దతు నివ్వాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 3న జరిగే లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమానికి లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు సత్యం రెడ్డి, శశిధర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# సొంతింటి పథకం అమలుకై మంత్రులకు సిఐటియు వినతిపత్రం



**మంచిర్యాల :-**సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక పెండింగ్ అంశాల పరిష్కారానికై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) చేస్తున్న ఆందోళన కార్యక్రమాలలో భాగంగా గురువారం హైదరాబాద్ తెలం గాణ సచివాలయంలో సిపిఎం మాజీ ఎమ్మె ల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు సొంత ఇంటి పథకం, అలవెన్సులపై ఐటి మాఫీ, మారు పేర్లు, సంస్థకు రావలసిన 33 వేల కోట్ల బకాయిల చెల్లింపు వంటి సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అన్ని బ్రాంచీ ల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సొంతింటి పథకం అమలు వలన అటు యాజమాన్యానికి, ఇటు ప్రభుత్వానికి ఎలాంటి భారం పడకుండా అమలవుతుందనే విషయాన్ని వివరించడంతో వారు సానుకూలత వ్యక్తం చేసి, త్వరలో ఈ విషయంపై యూనియన్ తో మరొక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని యూనియన్ సలహాదారుడు భూపాల్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు లు తెలిపారు. దీనికి యూనియన్ నాయకులు సానుకూలత వ్యక్తం చేస్తూ, త్వరలో పరిష్కారం కొరకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మేండె శ్రీనివాస్, మేదరి సారయ్య, ఉపాధ్యక్షులు ఎస్కే గౌ స్, ఈద వెంకటేశ్వర్లు, ఆర్జీ 2 అధ్యక్ష కార్యదర్శులు రాంప్రసాద్, కుంట ప్రవీణ్ కుమార్, అర్జీ 3 నాయకులు రవికుమార్, శ్రీనివాస్, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలి

## పినపాక తాసిల్దార్ తో ఎమ్మెల్యే పాయం



**పినపాక :**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, సిబ్బంది మర్యాద పూర్వకంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ ఎమ్మెల్యే పాయం కు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తాసిల్దార్ కు సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లులు ఆన్లైన్ విధానం, ఆన్లైన్ కానీ భూముల వివరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడడమే ప్రజాప్రతితులుగా అధికారులుగా మన లక్షమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, సూపర్డెంట్ రమేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్, బాలకృష్ణ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన..

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్





**తేదీ, జనవరి, 02, / 2025 నిర్మల్ జిల్లా :**కేంద్రంలో ఉత్సవాలకు పటిష్ట ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురు వారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడి యంలో ఈనెల 5, 6, 7 తేదీలలో నిర్వహిం చనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమం ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. స్టేజి, స్టాల్స్, పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. స్టాళ్లు, స్టేజి ఏర్పాటు చేయబోయే ప్రదేశాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్డిఓ రత్నకళ్యాణి, డీఆర్డిఓ విజయలక్ష్మి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ అదనపు ఎస్పీ రాజేష్ మీనా



**తేదీ, జనవరి, 02, 2025 నిర్మల్ :**కు నూతనంగా సబ్ డివిజన్ అదనపు ఎస్పీగా నియమితులైన రాజేష్ మీనా జిల్లా కాలెక్టర్ అభిలాష అభినవ్ ను గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇరువురు జిల్లా స్థితిగతులపై చర్చించారు. జిల్లాకు బదిలీపై వచ్చిన సబ్ డివిజన్ అదనపు ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం

## జిల్లా షీ టీం, జిల్లా సాధికారిక హబ్



**మంచిర్యాల :-**ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని జిల్లా షీ టీం, జిల్లా మహిళ సాధికారిక హబ్ సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సినిమా వాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు జిల్లా షీ టీం, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు మహిళ సాధికారిక హబ్ సంయుక్త ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ వి హేమ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న షీ టీం, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధులు గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు, దాని పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, టి సేఫ్ యాప్ అప్లికేషన్ గురించి, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, మహిళా రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా నష్టాల గురించి, లాభాల గురించి అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని మహిళలు, బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ, సేవలు అందించడం జరుగుతుందని, రాష్ట్రంలో షీ టీమ్స్ కు ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సేవలు అందిస్తామన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ పోలీసుల ద్వారా విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ, నిఘా ఉంటుందన్నారు. మహిళా సాధికారక హబ్ ఫైనాన్షియల్ లిటరసీ లిప్సిక మాట్లాడుతూ, భేటీ బచాఓ- భేటీ పడాఓ పథకం, పిసిపిఎన్ డీటీ యాక్ట్ (గర్భస్థ శిశువు లింగనిర్ధరణ చట్టం) లింగ వివక్షత, లింగ సమానత్వం, బాల్యవివాహాల నిరోధక చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, సీనియర్ సిటిజెన్ హెల్ప్ లైన్ నంబర్ 14567, ఫోక్సో ఆక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, సుకన్య సమృది యోజనా, మిషన్ వాత్సల్య, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి, మహిళా సాధికారత, మొదలగు హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సరిహద్దులు దాటించిన ప్రేమ.. పెళ్లికి నో చెప్పిన ప్రేయసి, పాక్ జైల్లో యూపీ వ్యక్తి

**లక్నో:** ప్రేమ వ్యవహారం సరిహద్దులు దాటించింది. సోషల్ మీడియాలో పరిచయమైన యువతిని పెళ్లాడేందుకు ఒక యువకుడు అక్రమంగా పాకిస్థాన్‌లోకి ప్రవేశించాడు. అయితే పెళ్లికి ఆమె నిరాకరించింది. అక్రమ చొరబాటు గురించి తెలుసుకున్న పాక్ పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు.ఈ విషయం తెలుసుకున్న అతడి తల్లిదండ్రులు ఆందోళన చెందు తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లా ఖిత్కారి గ్రామానికి చెందిన 21 ఏళ్ల బాదల్ బాబుకు ఫేస్‌బుక్‌లో పాకిస్థాన్‌కు చెందిన 21 ఏళ్ల సనా రాణి పరిచయమైంది. గత రెండున్నర ఏళ్లుగా వారిద్దరూ ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో పాక్



యువతిని కలిసి పెళ్లి చేసుకోవాలని అతడు భావించాడు.కాగా, గత ఏడాది ఆగస్ట్‌లో పని కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు తన కుటుంబానికి బాబు చెప్పాడు. దీపావళికి ముందు తన కుటుంబానికి వీడియో కాల్ చేశాడు. తాను క్షేమంగా ఉన్నానని, పని కుదిరిందని తెలిపాడు. మొబైల్ ఫోన్ కొనే స్థోమత లేకపోవడంతో స్నేహితుల ఫోన్ నుంచి వాట్సాప్ వీడియో కాల్ చేసినట్లు చెప్పాడు.మరోవైపు ఫేస్‌బుక్ లవర్‌ను కలిసేందుకు బాబు పెద్ద సాహసం చేశాడు.

# ఖేల్‌రత్న అవార్డులు ప్రకటించిన కేంద్రం.. మనూ భాకర్ సహా ముగ్గురికి పురస్కారం..



క్రీడల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఖేల్ రత్న అవార్డులను కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో పతకాల పంట పండించిన మనూ భాకర్‌తో పాటు పలువురు క్రీడాకారులను ఈ పురస్కారం వరించింది. ఖేల్‌రత్న అవార్డులు ప్రకటించిన కేంద్రం.. మనూ భాకర్ సహా ముగ్గురికి పురస్కారం..క్రీడల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఖేల్ రత్న అవార్డులను కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో పతకాల పంట పండించిన మనూ భాకర్‌కు ఖేల్ రత్న వరించింది. ఆమెతో పాటు మరో ముగ్గుర్ని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది మోదీ సర్కారు. ప్రపంచ చెస్ ఛాంపియన్ డి.గుకేష్, హాకీ స్టార్ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్‌కు అవార్డులను ప్రకటించింది ప్రభుత్వం. జనవరి 17వ తేదిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది. ఖేల్‌రత్న సాధించిన ఆటగాళ్లు గొప్ప ఘనతలు సాధించడంతోనే అవార్డుకు ఎంపికయ్యారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన అథ్లెట్‌గా మను బాకర్ నిలిచింది. పర్సనల్ ఈవెంట్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆమె కాంస్య పతకాలు కొల్లగొట్టింది. ఫస్ట్ లిస్ట్‌లో ఆమె పేరు రాలేదు. కానీ తాజా జాబితాలో ఆమె పేరును చేర్చారు. వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచి రికార్డు క్రియేట్ చేసిన గుకేశ్‌నూ ఖేల్‌రత్న వరించింది. ఒలింపిక్స్‌లో హాకీలో వరుసగా సెకండ్ మెడల్ సాధించడంలో కీలకపాత్ర పోషించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కూడా పురస్కారానికి ఎంపికయ్యాడు. పారాలింపిక్స్‌లో హైజంప్ కేటగిరీలో గోల్డ్ మెడల్ కొట్టిన ప్రవీణ్ కూడా ఈ గౌరవాన్ని అందుకున్నాడు. ఇక, 32 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులు ప్రకటించింది కేంద్రం. ఇందులో జ్యోతి యర్రాజి (అథ్లెటిక్స్), అన్ను రాణి (అథ్లెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), వంతిక అగర్వాల్ (చెస్) తదితరులు ఉన్నారు.

# వైశాలి..కాంస్య పతకధారి ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చాంపియన్‌షిపను భారత్ ఘనంగా ముగించింది



ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చాంపియన్‌షిపను భారత్ ఘనంగా ముగించింది బ్లిట్జ్ విభాగంలో మరో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్.వైశాలి కాంస్య పతకంతో మురిసింది. తెలుగు తేజం కోనేరు హంపి ర్యాపిడ్ విభాగంలో...వైశాలి..కాంస్య పతకధారి వరల్డ్ బ్లిట్జ్ చెస్‌లో మూడోస్థానంఓపెన్ సంయుక్త విజేతలు కార్ల్‌సన్, నెపోమ్నియాచిన్యూయార్క్ ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చాంపియన్‌షిపను భారత్ ఘనంగా ముగించింది. బ్లిట్జ్ విభాగంలో మరో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్.వైశాలి కాంస్య పతకంతో మురిసింది. తెలుగు తేజం కోనేరు హంపి ర్యాపిడ్ విభాగంలో స్వర్ణ పతకంతో అదరగొట్టిన విషయం విదితమే. ఇక పురుషుల విభాగంలో ప్రపంచ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్, రష్యా గ్రాండ్‌మాస్టర్ ఇయాన్ నెపోమ్నియాచి సంయుక్త విజేతలుగా నిలిచారు. మహిళల కేటగిరీ..క్వార్టర్‌ఫైనల్లో చైనా క్రీడాకారిణి జూ జినెర్‌ను 2.5-1.5తో ఓడించిన వైశాలి సెమీసల్‌లో అదే స్థాయిలో రాణించలేకపోయింది. చైనాకే చెందిన జు వెన్‌జున్ చేతిలో 0.5-2.5తో వైశాలి సెమీఫైనల్లో ఓటమి చవిచూసింది. ఆమె కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వెన్‌జున్ బ్లిట్జ్ టైటిల్ కైవసం చేసుకుంది. ఫైనల్లో సహచరి లీ టింగ్‌జీపై 3.-5-2.5తో నెగ్గిన జున్ స్వర్ణం దక్కించుకుంది. లీ టింగ్‌జీ రజతానికి పరిమితమైంది. కాగా వైశాలి తమ్ముడు ప్రజ్ఞానంద కూడా ఈ పోటీల్లో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. కాంస్య పతకం చేజిక్కించుకున్న తమిళనాడు అమ్మాయి వైశాలిని ఐదుసార్లు ప్రపంచ చాంపియన్, అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) ఉపాధ్యక్షుడు విశ్వనాథన్ ఆనంద్ అభినందించాడు.బ్లిట్జ్ ఓపెన్ విభాగం స్వర్ణ పతకాన్ని కార్ల్‌సన్, ప్రపంచ ఎనిమిదో ర్యాంకర్ ఇయాన్ నెపోమ్నియాచి సంయుక్తంగా అందుకున్నారు. ఫైనల్లో తొలి రెండు గేమ్‌లను కార్ల్‌సన్ గెలిచాడు. దాంతో మరో గేమ్‌ను అతడు డ్రా చేసుకుంటే టైటిల్ సొంతమయ్యేది. కానీ పుంజుకున్న నెపోమ్నియాచి తదుపరి రెండు గేమ్‌లలో గెలుపొందాడు. దాంతో 2-2తో స్కోరు సమమైంది. ఈనేపథ్యంలో మూడు గేమ్‌ల సడన్ డెత్‌ను నిర్వహించారు. అవి కూడా డ్రా కావడంతో సంయుక్త టైటిల్‌కోసం కార్ల్‌సన్ ప్రతిపాదించాడు. దానికి నెపోమ్నియాచి కూడా అంగీకరించాడు. ఫలితంగా..వారిద్దరిని సంయుక్త విజేతలుగా ప్రకటించారు. బ్లిట్జ్ టైటిల్ ఇలా ఇద్దరికీ కలిపి ఇవ్వడం టోర్నీ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. కార్ల్‌సన్ ఎనిమిదోసారి బ్లిట్జ్ చాంపియన్‌గా నిలవగా, నెపోమ్నియాచికి ఇదే మొదటి టైటిల్.మాగ్నస్ మరో వివాదం..కార్ల్‌సన్ మరోసారి వివాదానికి కేంద్ర బిందువయ్యాడు. బ్లిట్జ్ విభాగం తొలి రౌండ్‌లో గ్రాండ్‌మాస్టర్ మైకేల్ బెజోల్డ్ (జర్మనీ)తో కార్ల్‌సన్ తలపడ్డాడు. మూడు నిమిషాల ఆ గేమ్‌కు మాగ్నస్ ఒక నిమిషం 11 సెకన్లు ఆలస్యంగా వచ్చి వివాదాస్పదుడయ్యాడు. కొత్త జీన్స్ కొనుక్కోవడంలో ఆలస్యమైందని మాగ్నస్ చెప్పాడు. కాగా టోర్నమెంట్ ర్యాపిడ్ విభాగం పోటీలకు డ్రెస్ కోడ్‌ను ఉల్లంఘించి జీన్స్ వేసుకొని రావడంతో కార్ల్‌సన్‌ను నిర్వాహకులు బహిష్కరించిన విషయం విదితమే.మ్యాచ్‌ఫిక్సింగ్‌కు పాల్పడ్డారా ?కార్ల్‌సన్, నోపోమ్నియాచి సంయుక్త విజేతలుగా నిలవడం దుమారం రేపుతోంది. వీరిద్దరూ మ్యాచ్‌ఫిక్సింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఫైనల్ సందర్భంగా వేదిక వెనుక.. మాగ్నస-ఇయాన్ మాట్లాడుకున్న వీడియో ఒకటి ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. 'ఇద్దరినీ సంయుక్త విజేతలుగా ఫిడే ప్రకటించేలా చిన్నపాటి డ్రాలతో గేమ్‌లను ముగిద్దాం' అని నెపోమ్నియాచితో కార్ల్‌సన్ అనడం ఆ వీడియోలో స్పష్టంగా వినిపించింది.


# గంభీర్‌కు గండం కొన్నేళ్లుగా

## భారత క్రికెట్‌కు మూలస్తంభాలుగా ఉన్న రోహిత్ శర్మ కోహ్లీ



**సిడ్నీ:** కొన్నేళ్లుగా భారత క్రికెట్‌కు మూలస్తంభాలుగా ఉన్న రోహిత్ శర్మ కోహ్లీ త్వరలో రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. భారత జట్టు సంధి దశలో ఉన్న కీలక సమయంలో కోచ్ గౌతమ్ గంభీర్, సహాయ సిబ్బంది భవిష్యత్ సవాళ్లకు తగినట్టుగా టీమిండియాను ఎలా నడిపిస్తారనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గామారింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న టెస్ట్ సిరీసలో సమతుల్యమైన జట్టును ఎంపిక చేయడం సంక్లిష్టంగా మారింది. సిరీస్ చేజార కుండా ఉండాలంటే సిడ్నీలో జరిగే ఐదో టెస్ట్‌లో భారత్ నెగ్గి తీరాల్సిందే. కాగా, వరుస వైఫల్యాల నేపథ్యంలో టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో అనిశ్చితి నెలకొందనే టాక్ రోజురోజుకూ పెరుగుతోంది. జట్టులోకి ఎక్కువ మంది ప్లేయర్లతో గంభీర్‌కు శ్రుతి కుదరడం లేదనే ప్రచారం సాగుతోంది. రవిశాస్త్రి, ద్రవిడ్ తరహాలో ఆటగాళ్లతో సమాచార మార్పిడి సజావుగా జరగడం లేదనేది ప్రముఖంగా వినిపిస్తున్న ఆరోపణ. సీనియర్లు కాకుండా.. ఈ మధ్య కాలంలో జట్టులో చోటును సుస్థిరం చేసుకొన్న కొందరు క్రికెటర్లు గౌతీ తీరుపై అసంతృప్తిగా ఉన్నారని సమాచారం.అలా జరిగితే.. ఉద్వాసనే?'మరో టెస్ట్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్. టీమిండియా ప్రదర్శన మెరుగుపడకపోతే మాత్రం కోచ్‌గా గంభీర్ పోస్టు ప్రమాదంలో పడినట్టేన'ని బోర్డు అధికారి ఒకరు చెప్పారు. మరోవైపు ప్రయోగాలు చేస్తుండడంతో జట్టులోని ఆటగాళ్లు కూడా అభద్రతా భావానికి లోనవుతున్నారని తెలుస్తోంది. బీసీసీఐలో ఖాళీ అయిన పదవులు భర్తీ అయిన తర్వాత.. భారత జట్టుపై కొన్ని నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది. చాంపియన్స్ ట్రోఫీలో జట్టు ప్రదర్శన మెరుగుపడకపోతే మాత్రం గంభీర్‌కు ఉద్వాసన తప్పదని అంటున్నారు. 'గౌతీ ఎప్పుడూ మా మొదటి ప్రాధాన్యం కాదు. ఆ లిస్ట్‌లో వీవీఎస్ లక్ష్మణ్ ముందున్నాడు. దీంతో కొంత రాజీపడి, తప్పని పరిస్థితుల్లో అతడి నియామకం చేయాల్సి వచ్చింద'ని ఆ అధికారి చెప్పారు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాషకు గురైనప్పుడే గౌతీని నిలదీశారు. ఇక ఈ సిరీస్‌లో కోహ్లీ వరుస వైఫల్యాలకు గౌతీ ఏదైనా సమాధానం వెతకగలడా? అనే ప్రశ్న అన్ని వర్గాల నుంచి ఎదురవుతోంది. అంతేకాకుండా ఓ సహాయ కోచ్‌కు చెందిన సహాయకుడు ఫ్రాంచైజీ జెర్సీలో మ్యాచ్ ముగిసిన తర్వాత ప్లే ఏరియాలోకి రావడంతోపాటు బీసీసీఐకు కేటాయించిన బాక్స్‌లో కనిపించడంపై కూడా బోర్డు పెద్దలు ఆరాతీస్తున్నట్టు సమాచారం.
ప్రశ్నించనున్న బీసీసీఐ సిరీస్ మధ్యలో అశ్విన్ హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించడంపై రోహిత్, గౌతీని బీసీసీఐ ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు సమాచారం. అవమానాలు తట్టుకోలేకే అశ్విన్ వెళ్లిపోయాడన్న ఊహాగానాలు ఉన్నాయి.
చేసింది ఇక చాలు..నాలుగో టెస్ట్ ఓడిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వచ్చిన ఆటగాళ్లపై గంభీర్ ఫైర్ అయినట్టు వార్తలు వస్తున్నాయి. 'ఇక...చేసింది చాలు' అని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ఓ చానెల్ తెలిపింది. పరిస్థితులకు తగ్గట్టుగా ఆడకుండా.. తమ సహజ శైలిలో ఆడితే ఎలా? అని కూడా ప్రశ్నించినట్టు తెలుస్తోంది. మొత్తంగా గౌతీ వ్యూహాలకు.. మైదానంలో వారు ఆడే తీరుకు పొంతన లేదని అంటున్నారు. ఒకరకంగా అందరినీ గౌతీ ఘాటుగానే హెచ్చరించాడని సమాచారం. చటేశ్వర్ పుజారను జట్టులోకి తీసుకోవాలని కూడా గంభీర్ ప్రతిపాదించినా.. సెలెక్టర్లు ఒప్పుకోలేదట.

# మార్కెట్లకు భారీ లాభాలు.. సెన్సెక్స్ 1400 పాయింట్లు జంప్..




గత కొన్ని రోజులుగా తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న దేశీయ సూచీలు నూతన సంవత్సరం తర్వాత లాభాల బాటలో పయనిస్తున్నాయి. డిసెంబర్ వాహనాల సేల్స్‌లో పెరుగుదల నమోదు కావడం ఇతర రంగాల పైనా ప్రభావం చూపుతోంది. గురువారం అన్ని రంగాలు లాభాల్లో దూసుకెళ్లాయి.గత కొన్ని రోజులుగా తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న దేశీయ సూచీలు నూతన సంవత్సరం తర్వాత లాభాల బాటలో పయనిస్తున్నాయి. డిసెంబర్ వాహనాల సేల్స్‌లో పెరుగుదల నమోదు కావడం ఇతర రంగాల పైనా ప్రభావం చూపుతోంది. గురువారం అన్ని రంగాలు లాభాల్లో దూసుకెళ్లాయి. అలాగే ఈ సంవత్సరం బడ్జెట్‌పై కూడా మదుపర్లు ఆశావహంతో ఉన్నారు. సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలను ఆర్జించాయి. సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ తిరిగి 24 వేల మార్క్ దాటింది. గురువారం ముగింపు (78, 507)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత లాభాల్లోకి దూసుకెళ్లింది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడంతో సెన్సెక్స్ ఒక దశలో 80 వేల మార్క్‌ను కూడా దాటేసింది. చివరకు 1436 పాయింట్ల లాభంతో 79, 943 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలతో రోజును ప్రారంభించింది. చివరకు 445 పాయింట్ల భారీ లాభంతో 24, 188 వద్ద రోజును ముగించింది. చాలా రోజుల తర్వాత 24 వేల మార్క్‌ను దాటింది.సెన్సెక్స్‌లో ఎయిచర్ మోటార్స్, బజాజ్ ఫిన్‌సెర్వ్, చోల ఇన్వెస్ట్, బజాజ్ ఫైనాన్స్, ఆయిల్ ఇండియా షేర్లు లాభాలు అందుకున్నాయి. పెట్రోనాట్ ఎల్జీ, అదానీ టోటల్ గ్యాస్, జిందాల్ స్టెయిన్ లెస్, డాక్టర్ లాల్‌పాథ్ ల్యాబ్స్, ఏంజెల్ వన్ షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 657 పాయింట్లు లాభపడింది.

# పంత్‌పై వేటు.. గిల్‌కు చోటు?



**సిడ్నీ:** భారత్.. కొత్త ఏడాదిని విజయంతో ఆరంభించాలనుకొంటోంది. సిడ్నీలో జరిగే ఆఖరి టెస్ట్‌లో నెగ్గితే భారత్ 2-2తో సిరీస్‌ను సమం చేసే అవకాశం ఉంది. ఐదో మ్యాచ్ శుక్రవారం మొదలు కానుండగా.. చివరి రెండు రోజులు వర్షం కురవవచ్చని వాతావరణ శాఖ చెబుతోంది. ఇక నాలుగో టెస్ట్‌కు దూరమైన శుభ్‌మన్ గిల్‌కు అవకాశం కల్పించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోందట. అదే జరిగితే రోహిత్ లేదా కోహ్లీలో ఒకరు బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి. మరోవైపు నిర్లక్ష్యమైన షాట్లతో వికెట్ పారేసుకొంటున్న రిషభ్ పంత్, రాణించలేక పోతున్న పేసర్ సిరాజ్‌ను హెచ్చరించే విధంగా బెంచ్‌కే పరిమితం చేస్తారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి.

# బుమ్రాను నిరోధించేలా చట్టం




ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస..నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆసీస్, భారత జట్లకు ఇక్కడి తన అధికారిక నివాసంలో బుధవారం విందు ఇచ్చారు. సిరీస్ నాలుగు టెస్ట్‌ల్లో ఇప్పటికే 30 వికెట్లతో...బుమ్రాను నిరోధించేలా చట్టంఆసీస్ ప్రధాని అల్బనీస్ సరదా వ్యాఖ్యసిడ్నీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస..నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆసీస్, భారత జట్లకు ఇక్కడి తన అధికారిక నివాసంలో బుధవారం విందు ఇచ్చారు. సిరీస్ నాలుగు టెస్ట్‌ల్లో ఇప్పటికే 30 వికెట్లతో 'కంగారె'త్తిస్తున్న బుమ్రా ప్రదర్శనను ఆయన తెగ మెచ్చుకున్నారు. 'అతడు ఎడమ చేతితో బౌలింగ్ చేయాలని లేదా ఒక అడుగు వెనక్కు వేయాలని చట్టం చేస్తాం' అని ఆస్ట్రేలియా క్రికెటర్లతో అల్బనీస్ సరదాగా అన్నారు. భారత కోచ్ గంభీర్ మాట్లాడుతూ..'ఆస్ట్రేలియా అందమైన దేశం. అయితే ఆ దేశంతో ఆడడం కష్టం. చివరి టెస్ట్‌లో మెరుగైన ప్రదర్శన చేసి రంజింపజేస్తాం' అని అన్నాడు.

# మన దేశంలో క్రెడిట్ స్కోర్ లేదా క్రెడిట్ రేటింగ్ ఇచ్చేది ఎవరు? వారు ఫాలో అయ్యే రూల్స్ ఏంటి..

క్రెడిట్ స్కోరు బాగుంటేనే బ్యాంకులు మిమ్మల్ని నమ్ముతాయి. ఈ క్రెడిట్ స్కోర్ లేదా క్రెడిట్ రేటింగ్‌లను సాధారణంగా క్రెడిట్ రిఫరెన్స్ ఏజెన్సీలు లేదా క్రెడిట్ బ్యూరోలు ఇస్తాయి. క్రెడిట్ స్కోర్‌లను లెక్కించేందుకు ఒక్కో బ్యూరో ఒక్కో పద్ధతిని కలిగి ఉంటుంది.

మన దేశంలో క్రెడిట్ స్కోర్ లేదా క్రెడిట్ రేటింగ్ ఇచ్చేది ఎవరు? వారు ఫాలో అయ్యే రూల్స్ ఏంటి.. మనకు బ్యాంకుల నుంచి ఏదైనా లోన్ రావాలన్నా, ఇంకేదైనా ఇతర సహాయం అందాలన్నా ముందుగా చెక్ చేసేది మన క్రెడిట్ స్కోర్ క్రెడిట్ స్కోరు బాగుంటేనే బ్యాంకులు మిమ్మల్ని నమ్ముతాయి. ఈ క్రెడిట్ స్కోర్ లేదా క్రెడిట్ రేటింగ్‌ను సాధారణంగా క్రెడిట్ రిఫరెన్స్ ఏజెన్సీలు లేదా క్రెడిట్ బ్యూరోలు ఇస్తాయి. క్రెడిట్ స్కోర్‌లను లెక్కించేందుకు ఒక్కో బ్యూరో ఒక్కో పద్ధతిని కలిగి ఉంటుంది. భారతదేశంలో ప్రధానంగా నాలుగు క్రెడిట్ బ్యూరోలు ఉన్నాయి. క్రెడిట్ స్కోర్‌లను లెక్కించేటప్పుడు అన్ని క్రెడిట్ బ్యూరోలు మీ వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుంటాయి.




భారతదేశంలో ప్రధానంగా, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్, సీఆర్ఐఎఫ్ హై మార్క్ అనే నాలుగు బ్యూరోలు క్రెడిట్ స్కోర్‌ను నిర్ధారిస్తాయి. క్రెడిట్ స్కోర్‌లను లెక్కించేందుకు ఒక్కో బ్యూరో ఒక్కో పద్ధతిని ఫాలో అవుతుంది. క్రెడిట్ స్కోర్ లెక్కింపునకు థంబ్ రూల్ అంటూ ఏదీ లేదు. కానీ, అందరూ తెలుసుకోవాల్సిన సాధారణ మంత్రం.. మీ క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీరు ఆర్థికంగా నమ్మదగిన వారు. మీ క్రెడిట్ స్కోరు తక్కువగా ఉంటే మీకు అప్పు ఇవ్వడం రిస్కీ. బ్యాంకులతో మీ గత లావాదేవీల ఆధారంగానే క్రెడిట్ స్కోర్‌ను నిర్ణయిస్తారు. మీరు ఎటువంటి రుణ గ్రహీత అనే విషయం క్రెడిట్ స్కోర్ ఆధారంగా తెలుసుకోవచ్చు.

మీ క్రెడిట్ స్కోర్ 750కు పైన ఉంటే మీకు లోన్‌లు సులభంగా వచ్చేస్తాయి. ఒకవేళ 500, అంతకన్నా తక్కువ ఉంటే మీకు లోన్ రావడం కష్టమవుతుంది. మీరు గతంలో తీసుకున్న లోన్లు, చెల్లించిన తీరు, క్రెడిట్ కార్డు వాడే విధానం, మీ అకౌంట్ బ్యాలెన్స్ మొదలైన వాటిని పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే మీ ఆదాయం,

ఉద్యోగ పరిస్థితి, చిరునామా, రీ పేమెంట్ హిస్టరీ, ఇప్పటికే ఉన్న వ్యక్తిగత రుణాలు మొదలైన వాటిని పరిగణనలోకి తీసుకుని మీ క్రెడిట్ స్కోర్‌ను నిర్ధారిస్తారు. అయితే మీకు రుణం ఇచ్చే బ్యాంక్ మీ క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి వారు ఏ క్రెడిట్ రిఫరెన్స్ ఏజెన్సీని ఉపయోగించాలనుకుంటున్నారో మీకు తెలియజేయాల్సిన అవసరం లేదు.

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. నిమిషాల్లోనే మదుపర్లకు లక్షల కోట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం (జనవరి 2, 2025) స్వల్ప బలమైన మొదలై, భారీ లాభాల దిశగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మధ్యాహ్నం 1.07 గంట సమయంలో సెన్సెక్స్ 1131 పాయింట్లు పెరిగి 79,637 స్థాయిలో ఉండగా, నిఫ్టీ కూడా 332 పాయింట్లు ఎగబాకి 24,075 వద్ద ట్రేడవుతోంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 260 పాయింట్లు పెరిగి 51,321 దగ్గర నడుస్తోంది. దీంతోపాటు నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 218 పెరిగి 57,669 పరిధిలో ట్రేడవుతోంది. ఈ నేపథ్యంలో మదుపర్లు కొన్ని క్షణాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా దక్కించుకున్నారు.ఇదే సమయంలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్సర్వ్, మారుతి సుజుకి,కోటక్ మహీంద్రా కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, బ్రిటానియా, సన్ ఫార్మా, భారత్ ఎలక్ట్రిక్ సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఆటో, ఎన్‌బీఎఫ్‌సీ షేర్ల పెరుగుదల నుంచి మార్కెట్‌కు మద్దతు లభించింది. ప్రైవేట్ బ్యాంకుల షేర్లు కూడా మంచి లాభాలను నమోదు చేశాయి.అదే సమయంలో కన్స్యూమర్ డ్యూరబుల్స్ మాత్రమే రెడ్‌లో ట్రేడవుతున్నాయి. అశోక్ లేలాండ్, ఎం అండ్ ఎం, మారుతీ, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ఉన్నాయి. కోటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, డాక్టర్ రెడ్డీ, శ్రీరామ్ ఫైనాన్స్ నిఫ్టీ బుల్లిష్‌గా ఉన్నాయి. విప్రో, అదానీ ఎంటర్‌ప్రైజ్, బజాజ్ ఆటో, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీలలో క్షీణత కనిపించింది.



ఈ షేర్లు కూడా..బీఎస్ఈలో గురువారం నాటి ట్రేడింగ్‌లో రైల్‌టెల్ కార్పొరేషన్ షేర్లు ఇంట్రాడే గరిష్టంగా రూ. 433.35 వద్ద 7 శాతం దూసుకెళ్లాయి. భారత్ కోకింగ్ కోల్ నుంచి కంపెనీ రూ.78.43 కోట్ల విలువైన వర్క్ ఆర్డర్‌ను పొందడంతో కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఉదయం 9:43 గంటలకు రైల్‌టెల్ షేరు ధర 6.14 శాతం పెరిగి బీఎస్ఈలో ఒక్కో షేరుకు రూ.429.8కు చేరింది. బ్యాంక్ షేర్ ధర ఈరోజు 6.2 శాతం పెరిగి బీఎస్ఈలో ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.333కి చేరుకుంది. ఈ రోజు ఉదయం డీల్స్‌లో బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 236 పాయింట్లు లేదా 0.3 శాతం పెరిగి 78,743 స్థాయిలకు చేరుకుంది. ప్రైవేట్ బ్యాంక్ డిసెంబర్ త్రైమాసికం బిజినెస్ అప్‌డేట్‌ను షేర్ చేసిన తర్వాత బ్యాంక్ షేర్లు ఈరోజు స్టాక్ ఎక్స్ఛేంజీలలో లాభపడ్డాయి.తగ్గిన రూపాయి విలువమొత్తం మీద నిఫ్టీ వారపు గడువు గ్రీన్‌లో ప్రారంభమైంది. మరోవైపు రూపాయి కొత్త కనిష్ట స్థాయి వద్ద ప్రారంభమైంది. ఉదయం ప్రపంచ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు వెలువడ్డాయి. సెలవుల అనంతరం నేటి నుంచి గ్లోబల్ మార్కెట్లు తెరుచుకున్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సెన్సార్ పూర్తి చేసుకున్న 'గేమ్ ఛేంజర్'.. రన్ టైం ఎంతంటే.!




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్. తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను దిల్ రాజు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాడు. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల ఎదురుచూపులకు బ్రేక్ చేస్తూ.. జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం.అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 8 రోజులు కూడా లేకపోవడంతో తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది ఈ చిత్రం. పొలిటికల్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. రన్ టైం విషయానికి వస్తే.. 165.30 నిమిషాల (2:45 గంటలు) రన్‌టైమ్‌తో ఈ సినిమా అలరించడానికి సిద్ధమైంది. మరోవైపు ఈరోజు సాయంత్రం 5 గంటలకు ఈ సినిమా ట్రైలర్‌న విడుదల చేయనున్నారు మేకర్స్.ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్‌లో నటించబోతున్నాడు. రామ్‌నందన్ అనే యువ ఐఏఎస్ అధికారిగా కనిపించడంతో పాటు, తండ్రి అప్పన్న పాత్రనూ ఆయనే చేశారు. కియరా అద్వాని, అంజలి, సముద్రఖని, సునీల్, శ్రీకాంత్, నాజర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కీరవాణి గీతం.. ఇళయరాజా సంగీతం



రూపేష్ హీరోగా, రాజేంద్రప్రసాద్, అర్చన జంటగా రూపుదిద్దుకుంటున్న చిత్రం 'షష్టిపూర్తి'. ఇందులో ఆకాంక్ష సింగ్ కథానాయిక. ఈ సినిమా కోసం సంగీత దర్శకుడు కీరవాణి 'ఏదో ఏ జన్మలోదో ఈ పరిచయం' అంటూ ఓ పాటను... సినిమా థియేటర్లు
కీరవాణి గీతం.. ఇళయరాజా సంగీతంరూపేష్ హీరోగా, రాజేంద్రప్రసాద్, అర్చన జంటగా రూపుదిద్దుకుంటున్న చిత్రం 'షష్టిపూర్తి'. ఇందులో ఆకాంక్ష సింగ్ కథానాయిక. ఈ సినిమా కోసం సంగీత దర్శకుడు కీరవాణి 'ఏదో ఏ జన్మలోదో ఈ పరిచయం' అంటూ ఓ పాటను రాయడం ఒక విశేషమైతే, ఇళయరాజా ఈ పాటకు స్వరపరచడం మరో విశేషం. ఇప్పటివరకూ 60కి పైగా పాటలను కీరవాణి రాసినా, ఇళయరాజా బాణీకి ఆయన పాట రాయడం ఇదే ప్రథమమని చిత్ర దర్శకుడు పవన్ ప్రభ చెప్పారు. చిత్రం షూటింగ్ పూర్తయి, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని, త్వరలో సినిమాను విడుదల చేస్తామనీ నిర్మాత రూపేశ్ చౌదరి చెప్పారు

# నటి హేమకు ఊరట..



బెంగుళూరు హైకోర్టులో తెలుగు నటి హేమకు ఊరట లభించింది. గత ఏడాది మేలో బెంగళూరులోని ఓ ఫామ్‌హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీలో నటి హేమ డ్రగ్స్ సేవించడం, రైడ్ సమయంలో తప్పుడు పేర్లు, ఫోన్ నంబర్లు ఇవ్వడం, రేవ్ పార్టీలో నిషేధిత పదార్థాల గురించి ముందస్తుగా అవగాహన కల్పించడం, వీడియోస్టేట్‌మెంట్లు ఇవ్వడం ద్వారా దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడం వంటి అభియోగాలు పోలీసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు.అనంతరం ఆమెకు బెయల్ లభించింది.
ఇక ఈ కేసు విచారణపై స్టే కోరుతూ హేమ దాఖలు చేసిన మధ్యంతర దరఖాస్తు పరిశీలించిన జస్టిస్ అనుమతిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.

# అడ్వెంచర్‌కు అంతా సిద్ధం!



రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు కథానాయకుడిగా నటించబోతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ అప్‌డేట్ కోసం దేశవ్యాప్తంగా అభిమానుల్లో ఆసక్తినెలకొని ఉంది. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత రాజమౌళి డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇదే కావడం, ఆయన దర్శకత్వంలో మహేష్‌బాబు తొలిసారి నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ హైప్ క్రియేట్ చేస్తున్నది. ఈ సినిమా ఎప్పుడు లాంచ్ అవుతుందోనని అభిమానులు ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. జనవరిలో పట్టాలెక్కనుందని గతంలోనే వార్తలొచ్చాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం నేడు హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈ సినిమాను మొదలుపెడతారని తెలిసింది. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో వినిపిస్తున్నది. సాధారణంగా ప్రతీ సినిమా ప్రారంభానికి ముందు ప్రెస్‌మీట్ పెట్టి ప్రాజెక్ట్ వివరాలను వెల్లడించడం రాజమౌళి ఆనవాయితీ. మరీ ఈ సినిమా విషయంలో ఆయన అదే పద్ధతి ఫాలో అవుతారో లేదో వేచిచూడాల్సిందే. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా కోసం వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించారని వార్తలొస్తున్నాయి. కీరవాణి సంగీతాన్నందించనున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ పతాకంపై నిర్మించనున్నారు.

# ఫిష్ వెంకట్ కు పవన్ కల్యాణ్ అర్థిక సాయం
## పవర్ స్టార్ కు కృతజ్ఞతలు తెలిపిన వెంకట్ కుటుంబం



టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయనకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అండగా నిలిచారు. ఈ విషయాన్ని తాజాగా ఓ వీడియో ద్వారా వెల్లడించారు ఫిష్ వెంకట్.అనారోగ్యం కారణంగా సినిమాలకు దూరం కావడంతో వెంకట్ ఆర్థికంగాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో చాలా మంది ప్రముఖ నటులు తెలుసు కనుక ఈ కష్టసమయంలో ఎవరినైనా సాయం కోరాలని కుటుంబ సభ్యులు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.దాంతో సాయం విషయమై తన భార్య సువర్ణ ఒత్తిడి మేరకు పవన్‌ను కలిసినట్లు వెంకట్ చెప్పారు. పవర్ స్టార్ పవన్‌ను కలిసి, తన అనారోగ్య సమస్యను వివరించడంతో వెంటనే అన్ని విధాలా సహాయం చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అలాగే తన ఆర్థిక ఇబ్బందులను గమనించి తన బ్యాంకు ఖాతాలో వెంటనే రూ. 2 లక్షలు జమ చేయించారని వెంకట్ పేర్కొన్నారు.
తనను ఈ కష్టకాలంలో ఆదుకున్న పవన్ కల్యాణ్, ఆయన కుటుంబం ఎప్పుడూ ఆనందంగా ఉండాలని దేవుడ్ని కోరుకుంటున్నానని ఫిష్ వెంకట్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ వీడియోను పవన్ అభిమానులు షేర్ చేయగా వైరల్ అవుతోంది.

# 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నాం.. 2010లో ప్రామిస్ రింగ్‌తో ప్రపోజల్.. లవ్ స్టోరీ రివీల్ చేసిన కీర్తి సురేశ్





మహానటి' సినిమాతో తెలుగుతోపాటు తమిళంలోనూ సూపర్ ఫేం సంపాదించుకుంది నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ తెలుగు, తమిళంలో వరుస చిత్రాలతో బిజీగా మారిపోయింది. ఇటీవలే తన చిన్ననాటి మిత్రుడు ఆంటోనీ తట్టిల్ కీర్తి ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గత నెల గోవాలో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంటోనీతో తన ప్రేమబంధాన్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది కీర్తి సురేశ్.12వ తరగతి చదువుతున్నప్పుడే తాను ఆంటోనీతో ప్రేమలో పడినట్లు చెప్పుకొచ్చింది. తన కంటే ఆంటోనీ ఏడేళ్లు పెద్ద అని.. 15 ఏళ్ల నుంచి ఇద్దరం ప్రేమించుకుంటున్నట్లు తెలిపింది. తొలిసారి 2010లో ఆంటోనీ తనకు ప్రపోజ్ చేసినట్లు చెప్పుకొచ్చింది. 2016 నుంచి ఇద్దరి బంధం మరింత బలపడిందని.. తనకు ఆంటోనీ ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిపింది. పెళ్లి చేసుకునే వరకూ ఆ రింగ్‌ను తీసేయలేదని చెప్పింది. తాను నటించిన సినిమాల్లో కూడా ఆ రింగ్‌ను గమనించొచ్చని పేర్కొంది.'మేమిద్దరం వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచడానికే ఇష్టపడతాం. ఎన్నో సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నా.. పెళ్లి ఫిక్స్ అయ్యే వరకూ మా ప్రేమ విషయం సీక్రెట్‌గానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. నేను ఆంటోనీతో ప్రేమలో ఉన్నట్లు నా స్నేహితులు, ఇండస్ట్రీలో కొంతమందికి మాత్రే తెలుసు. సమంత, విజయ్, అట్లీ, ప్రియా, ప్రియదర్శన్ వంటి వారికి మాత్రమే మా ప్రేమ గురించి తెలుసు. 2017లో మేమిద్దరం మొదటిసారి విదేశాలకు కలిసి వెళ్లాం. 2022లో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాం. 2024 డిసెంబర్‌లో ఒక్కటయ్యాం. ఆంటోనీ నా కెరీర్‌కు చాలా సపోర్ట్ ఇస్తాడు. తను నా జీవితంలోకి రావడం నిజంగా నా అదృష్టం' అని తన ప్రేమ కథను వివరించింది ఈ మహానటి.

# సత్యరాజ్ పోస్టర్‌తో టీజర్ టైం చెప్పిన మారుతి బార్బారిక్ టీం



టాలీవుడ్ డైరెక్టర్ మారుతి కాంపౌండ్ నుంచి మైథలాజికల్ కాన్సెప్ట్‌తో వస్తోన్న చిత్రం త్రిబాణధారి బార్బరిక్ మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో సత్యరాజ్ లీడ్ రోల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది.ఈ చిత్రం నుంచి తాజాగా సత్యరాజ్ పాత్ర లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. సత్యరాజ్ ఈ చిత్రంలో డ్యాక్టర్ శ్యామ్ కథు పాత్రలో నటిస్తున్నాడు. బార్బారిక్ ప్రపంచంలో సత్యరాజ్ పాత్ర కీలకంగా సాగనున్నట్టు పోస్టర్‌తో తెలియజేశాడు డైరెక్టర్. ఈ మూవీ టీజర్‌ను జనవరి 3న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. రామాయణ, మహాభారతాల పాత్రలను తీసుకుని ఇప్పటికే చాలా సినిమాలు రాగా.. తాజాగా ఇదే జోనర్‌లో భీముడు మనవడు, ఘటోత్కచుడు కుమారుడు బార్బరిక్ కథ ఆధారంగా ఈ సినిమా వస్తుంది. ఎవరు తాతా ఇతను..? అని చిన్నారి అడుగగా.. ప్రపంచం గుర్తించని గొప్ప యోధుడమ్మా.. భీష్ముడా తాతా..? హహ కాదమ్మా.. అంటూ సాగే డైలాగ్స్‌తో మాధవా.. వెయ్యేనుగుల బలశాలి భీముడికి మనవడిని. ఘటోత్కచుడుకు కుమారుడిని అంటూ బార్బరిక్ పాత్రను ఎలివేట్ చేసే ఇంట్రడక్షన్ వీడియో స్టన్నింగ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది.

# ధనుష్ 'ఇడ్లీ కడై' ఫస్ట్ లుక్ రిలీజ్



గతేడాది 'కెప్టెన్ మిల్లర్', 'రాయన్' వంటి సినిమాలతో సూపర్ హిట్‌లను అందుకున్నాడు ధనుష్. రాయన్ సినిమాతో అయితే మెగఫోన్ పట్టి మరోసారి దర్శకుడిగా నిరుపించుకున్నాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఇడ్లీ కడై (ఇడ్లీ కొట్టు)'. ఈ చిత్రంలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నారు.ఈ సినిమాను డాన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నిత్యమీనన్ కథానాయికగా నటిస్తుంది. అయితే న్యూ ఇయర్ కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాను సమ్మర్ కానుకగా.. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాతో పాటు ఇళయరాజా బయోపిక్, శేఖర్ కమ్ముల కుబేరా సినిమాలో నటిస్తున్నాడు ధనుష్.

# పెళ్లి చేసుకున్న 'బుట్ట బొమ్మ' సింగర్ అర్మాన్ మాలిక్



బుట్ట బొమ్మ సాంగ్ ఫేం బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్ పెళ్లి బంధంలోకి అడుగుపెట్టాడు. తన చిరకాల స్నేహితురాలు ఇన్‌ఫ్లుయోన్సర్ ఆష్నా ష్రాఫ్‌ను వివాహం చేసుకున్నాడు. అర్మాన్ మాలిక్ ఆగస్ట్ 2023లో ఆష్నా ష్రాఫ్‌కి ప్రపోజ్ చేశాడు. దీంతో ఆగష్టులోనే ఈ జంట నిశ్చితార్థం జరిగింది. అయితే తాజాగా ఈ జంట పెళ్లి చేసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కాగా వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు అర్మాన్. ఈ పోస్ట్‌కి 'నువ్వు నా ఇల్లు' అంటూ రాసుకోచ్చాడు.అల్లు అర్జున్ నటించిన అలా వైకుంఠపురంలో సినిమాలో బుట్ట బొమ్మ సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా పాపులర్ అయ్యాడు అర్మాన్. ఇదే కాకుండా వరుణ్ తేజ్ నటించిన తొలిప్రేమ, నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా తదితర సినిమాలలో పాటలు పాడాడు ఈ బాలీవుడ్ సింగర్.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861